నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 12, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు



## ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

16లో...




# విజయభేరి సభపై ఫోకస్

- సభ విజయవంతానికి సన్నాహాలు
- నేటి నుండి పార్లమెంట్ నియోజకవర్గాల్లో సమీక్షలు
- ప్రారంభమైన మండల స్థాయి సమావేశాలు
- 18న ఇంటింటికి పథకాల ప్రచారం

ప్రభాతవార్త, సూర్యాపేట : జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ఆశావహులు ధరఖాస్తులు చేసుకోగా టికెట్లు ఖరారు కాకపోవడంతో ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకత్వం అంతా విజయభేరి సభపై ఫోకస్ పెట్టింది. దీంతో టికెట్ల ఖరారులో మరింత జాప్యం జరగనుంది. ఈ నెల 17న హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో జరగనున్న విజయభేరి సభ విజయవంతంలో భాగంగా సోమవారం మండలాల స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. భారీ జన సమీకరణకై ఈ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నారు.

2లో...

## అంతా ఆయన చుట్టే ..!!

నల్లగొండ కాంగ్రెస్‌లో కీలకంగా కోమటిరెడ్డి



నల్లగొండటౌన్ ప్రభాతవార్త ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే టికెట్ల ఖరారులో ఎంపి కోమటిరెడ్డి అభిప్రాయం కీలకంగా మారింది. పార్టీ చేరికల్లోను ఆయన అనుమతి తప్పనిసరి అయిన వైనం కనబడుతుంది. ఫలితంగా జిల్లా రాజకీయం ఆయన చుట్టు తిరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ రాజకీయం అంతా ఇపుడు భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చుట్టూ తిరుగుతుంది.

2లో...



## కంపచెట్లలో పసికందు

ఆత్మకూర్ఎస్, ప్రభాతవార్త: ప్రకృతిలో అన్నింటికన్నా మధురమైనది, గొప్పది కన్నతల్లి ప్రేమ అంటారు. ఈ సృష్టిలో చెడ్డ తండ్రి ఉండొచ్చేమో గాని చెడ్డ తల్లి ఉన్నట్టుగా చరిత్రలో దాఖలాలు లేవు. అలాంటి కన్నతల్లి కన్న పేగు బంధాన్ని కంపచెట్లతో విసిరేసే కసాయి తల్లులు కూడా ఈ సమాజంలో ఉన్నారు అని నిరూపించింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ఎస్ మండలం నెమ్మికల్ గ్రామ ఎస్సీ కాలనీలో చర్చి పక్కన సోమవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. అప్పుడే తెలవారుతుండగా ఆ వైపుగా వెళ్లిన కొందరికి పసిబిడ్డ ఏడుపు వినిపించింది. వెంటనే అక్కడికి చేరుకున్న ఇరుగుపొరుగు వారికి నవజాత శిశువు కనిపించడంతో వెంటనే తీసుకువచ్చి చేయాల్సిన పనులన్నీ చేసి ఆ బిడ్డకు ఒక్క తల్లి కాదు మేమందరం తల్లులమే అని నిరూపించారు.

9లో...

బిసి నాయకుడు పిల్లుట్ల రఘు ప్రభావం

## ఏ పార్టీపై పడబోతుందో...?

- కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నాకు అవకాశం కల్పిస్తుంది
- కాంగ్రెస్ నుండి టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం
- ప్రజలకు నేను చేస్తున్న సేవలు నన్ను తప్పకుండా గెలిస్తారు
- ఇప్పటి వరకు పాలించిన పాలకులపై ప్రజలు విరక్తి చెందారు

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో

## అగ్ని ప్రమాదం

- కెమికల్ రియాక్షన్‌తో చెలరేగిన మంటలు
- పరుగులు తీసిన బాలింతలు, గర్భిణీలు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నల్లగొండటౌన్, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్పత్రుల్లో వరుస అగ్ని ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. గతంలో నకిరెకల్ ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐసియులో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా తాజాగా నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మాత శిశుసంరక్షణ కేంద్రంలో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం జరిగింది. పసి పిల్లల వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో బాలింతలు, గర్భిణీలు బయటకు పరుగులు తీశారు. ఉదయం సమయం కావడంతో ఇంకా ఎవరు సరిగా నిద్ర నుంచి తేరుకోనేలేదు.



2లో...

# విజయభేరి సభపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న విజయభేరి సభకు భారీగా తరలిరావాలని పిలుపునిస్తున్నారు. ఎన్నికల శంఖారావం పూరించనున్నందున పలు జిల్లాల నుండి జనాన్ని తరలించే పనిలో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఈ మేరకు ఎవరి పరిధిలో వారు కృషి చేస్తున్నారు. ఐదు గ్యారెంట్ కార్డు స్కీమ్‌లను విజయభేరి సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రకటించనున్నందున అ ందుకు అనుగుణంగా పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. మండల స్థాయి సమావేశాలు ఒక వైపు ప్రారంభించగా ఈ నెల 12 నుండి 14 వరకు పార్లమెంట్ నియోజకవర్గాల స్థాయిలో సమీక్షలు జరపనున్నారు. రా ష్ట్రంలో 119 శాసనసభ నియోజకవర్గాలు, 17 పార్లమెంటరీ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని చోట్ల సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 10న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యరావ్ ఠాక్రే జూమ్ మీటింగ్ నిర్వహించి విజయభేరి విజయవంతంపై సూచనలిచ్చారు. దీంతో ఆయా జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు సభకు జనసమీకరణ చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న సమావేశాల్లో ఈ అంశాలను చర్చించనున్నారు. రాష్ట్రంలో 35 వేల బూత్‌ల నుండి సభకు పెద్ద ఎత్తున జనాన్ని, పార్టీ శ్రేణులను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జూమ్ మీటింగ్‌లో ఆదేశించడంతో ఆయా జిల్లాల అధ్యక్షులు ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ సభలో సోనియా గాంధీ గ్యారెంటీ కార్డు స్కీమ్‌లను ప్రకటించనున్నారు. ఈ నెల 18న పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి గ్యారెంటీ కార్డులను అందజేయాలి. అంతే కాకుండా ఇంటింటికి వెళ్లి స్కీమ్‌ల విషయమై ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. సభను విజయవంతం చేసి పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపాలని, ఎన్నికల్లో విజయం సాధించాలనే ఆకాంక్షతో పార్టీ నాయకత్వం ఫోకస్ పెట్టింది. ఎఐసిసి ప్రకటించిన ఎనిమిది కమిటీల సభ్యులు కూడా సభ విజయవంతంపై దృష్టి సారించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు మెదక్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి తదితర జిల్లాల నుండి భారీ జనసమీకరణకు ప్లాన్ చేస్తున్నారు. ఎన్నికల శంఖారావం పూరించనున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్‌గా తీసుకుని విజయవంతానికై శతవిధాలా కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా వామపక్ష పార్టీలతో కాంగ్రెస్ పొత్తు విషయమై ఇంకా తేలలేదు. చర్చలు జరిపినప్పటికీ ఆయా పార్టీల అగ్రనేతలు చర్చలు జరిపినప్పటికీ కొలిక్కి రాలేదు. సీట్ల కేటాయింపు విషయం తేలిన మీదటే పొత్తు పెట్టుకునేందుకు అంగీకరించే యోచనలో వామపక్ష నేతలు ఉన్నారు. వామపక్షాలు కూడా ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో తప్ప మరే ఇతర పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపించడం లేదు. బిఆర్‌ఎస్‌తో పూర్తి స్థాయి తెగదెంపులు చేసుకున్నారు. ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని బిఆర్‌ఎస్ అధిష్టానం చెప్పినప్పటికీ అందుకు ఒప్పుకునే పరిస్థితులు వామపక్షాల్లో కనిపించడం లేదు. బిజెపిని మొదటి నుండి వామపక్షాలు మతతత్వ పార్టీగా పేర్కొంటూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, వామపక్షాల పొత్తు ఎంత మేరకు సఫలీకృతమవుతుందో ఆయా పార్టీల శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. వామపక్షాలు కోరిన సీట్లు కాంగ్రెస్ అంగీకరిస్తుందా, పొత్తు కుదురుతుందా అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ జరగబోయే ఎన్నికల్లో ఆయా రాజకీయ పక్షాలు తమ తమ స్టాటజీకి అనుగుణంగా ముందుకు సాగుతున్నాయి.

# జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం



మొదటి పేజీ తరువాయి

సిలిండర్ ధాటికి పెద్ద శబ్దంతో పొగలు కమ్ముకోవడంతో బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు పడ్డారు. పేషెంట్లు, బంధువులు,కుటుంబ సభ్యులు పసి పిల్లలను చేతులతో మోసుకొని బయటకు వెళ్లారు. కిటికీ అద్దాలను ధ్వంసం చేసి పొగను ఫైర్ సిబ్బందికి బయటకు పంపించారు. ఇదిలా ఉంటే.. నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణపై మొదటి నుంచి విమర్శలు వినిపిస్తుండటం గమనార్హం. సంఘటన స్థలాన్ని టు టౌన్ సిఐ నాగదుర్గ ప్రసాద్, ఎస్ఐ నాగరాజు పరిశీలించారు.

## కెమికల్ రియాక్షన్ వల్లనే ..

కాగా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మాతా శిశుసంరక్షణ కేంద్రంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం కేవలం కెమికల్ రియాక్షన్ వల్లనే జరిగిందని ఫైర్ సిబ్బంది పేర్కొంటున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది జరగలేదని, సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి వచ్చి మంటలను పూర్తిగా ఆపివేసినట్లు తెలిపారు.

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్..

జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి మాతా శిశు కేంద్రం సబ్‌స్టోర్ రూంలో సోమవారం ఉదయం 7.30లకు పొగ వ్యాపించిన సంఘటనపై జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ స్పందించి ఆస్పత్రి సూపరిండెంట్‌తో మాట్లాడి సంఘటన గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి మాతా శిశు కేంద్రం సబ్‌స్టోర్ రూం ను పరిశీలించారు. ఉదయం 7.30 గం.లకు మాతా శిశు కేంద్రం సబ్‌స్టోర్ రూం నుంచి పొగలు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆస్పత్రి సూపరిండెంట్‌కు వివరించారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. జిల్లా ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రి మాతా శిశు కేంద్రంలో ఒపిలో పెద్ద ఎత్తున మహిళల క్యూలైన్‌లో ఉండటంతో అదనంగా రెండు, మూడు కౌంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆస్పత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు.

## ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు...

ఆస్పత్రి సూపరిండెంట్ లచ్చునాయక్ ప్రమాదవశాత్తు ఆస్పత్రిలో జరిగిన కెమికల్ రియాక్షన్‌లో రోగులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఎంసిహెచ్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని సబ్ స్టోర్ రూంలో ఒక్కసారిగా పొగలు రావడం జరిగిందన్నారు. ముందు జాగ్రత్తగా కిటికి అద్దాలు పగులగొట్టి పొగను బయటకు పంపించామన్నారు. పక్కనే ఉన్న పది బెడ్స్‌లో గర్భిణీలను, పిల్లలను బయటకు తరలించామన్నారు. వారందరు క్షేమంగా ఉన్నారన్నారు. బాత్‌రూం క్లీన్ చేసే సల్ఫ్యూరిక్ ఆసిడ్ 5 ఎంఎం మగ్గులో ఉండగా బ్లీచింగ్ పౌడర్‌తో కలవడంతో మంటలు చెలరేగి పొగ కమ్ముకుందన్నారు. ఆస్పత్రిలో ఎలాంటి షార్ట్ సర్క్యూట్ గానా, సిలిండర్ పేలడం జరగలేదన్నారు.



# అంతా ఆయన చుట్టే ..!!

మొదటి పేజీ తరువాయి

ఆయా నియోజకవర్గాలలో ఇతర పార్టీలనుంచి ఎవరన్నా నాయకుడు కాంగ్రెస్ లో చేరాలన్నా .. అదేవిధంగా కొన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లోను కోమటిరెడ్డి అభిప్రాయం కీలకంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో సూర్యపేట,కోదాడ,హుజూర్‌నగర్, నాగార్జున సాగర్ నియోజకవర్గాలు మినహా మిగిలిన 8చోట్ల ఆయన వేలు పెడుతున్నారు. తన అనుచరులకు, లేదా తనకు బాగా నమ్ముకున్న వారికి టికెట్ల కోసం ప్రయత్నం చేస్తున్నారు. చివరకు సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి ప్రభావంతో రాజకీయాలు నడిచే మిర్యాలగూడెం, దేవరకొండ నియోజక వర్గాలలోను ఆయన సొంతంగా అభ్యర్థులను సిద్ధం చేశారు. దీంతో ఇపుడు నల్లగొండ కాంగెస్ రాజకీయం ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చుట్టూ తిరుగుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## భువనగిరిపై పెత్తనం..

2018 అసెంబ్లీ ఎన్నికలలో ఆయన నల్లగొండ శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఐదవసారి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ మరుసటి ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కోమటిరెడ్డి భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. వాస్తవానికి ఆ స్థానం నుంచి 2009లో భువనగిరి ఎంపిగా పోటీ చేసి విజయం సాధించిన ఆయన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 2014 ఎన్నికలలో ఓటమిపాలై

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా విజయం సాధించారు. ఎమ్మెల్సీగా పదవిలో ఉండగానే 2018 ఎన్నికలలో ఆయన మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో 2019 లోక్‌సభ ఎన్నికలలో భువనగిరి నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులు లేని సమయంలో అప్పటికే నల్లగొండ అసెంబ్లీ స్థానంలో పరాజయం పాలైన ఆయన ఎంపిగా పోటీ చేసి గెలిచారు. ఇక అప్పటి నుంచి భువనగిరపై పెత్తనం కోసం బాగానే రాజకీయ ఎత్తుగడలు వేశారు. ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో తన అనుచరుడు బీర్ల ఐలయ్యయాదవ్‌ను ఎంకరేజ్ చేయడంతోపాటు, భువనగిరి అసెంబ్లీ స్థానంలో రామాంజనేయులు గౌడ్, శివరాజ్‌గౌడ్ అనుచరులను పోటీదారులుగా తయారు చేశారు. కానీ అప్పటికే ఇక్కడ నుంచి డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి పొగబెట్టారు. ఆయన టిపిసిసి మాజీ చీఫ్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి దగ్గరి అనుచరుడు. అంతేగాకుండా 2018 ఎన్నికలలో భువనగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. డిసిసి అధ్యక్షునిగా ఉన్నా..ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పొసగక పార్టీని వీడి గులాబి కండువా కప్పుకున్నారు. బిజెపిని వీడి కాంగ్రెస్‌లోకి రావాలని చూస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డికి ఇప్పటి వరకు పచ్చజెండా ఊపలేదు. టిపిసిసినాయకత్వం ఏకగ్రీవంగా జిట్టాను పార్టీలో చేర్చుకోవడానికి సుముఖంగా ఉన్నా, కోమటిరెడ్డి అంగీకారం తెలపలేదన్న కారణంతో ఇంకా జిట్టాకు కండువా కప్పలేకపోతున్నారు. ఇక కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీ మారిన తర్వాత భువనగిరి డిసిసి అధ్యక్షుని నియామకంలో తన పట్టు నిరూపించుకొని తాను అనుకున్న వ్యక్తికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇప్పించుకున్నారు.

## ఇతర నియోజకవర్గాల్లోను ఇదే పరిస్థితి...

కేవలం భువనగిరి వరకే కోమటిరెడ్డి పరిమితం కాలేదు. ఇదే లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని నకిరెకల్ అసెంబ్లీ నియోజకవర్గంలోను కోమటిరెడ్డి మాటే చెల్లుబాటు అవుతుంది. 2009నుంచి ఆయన ఇక్కడి తన అనుచరునికి టికెట్ ఇప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. 2009లో కాంగ్రెస్ నుంచి ఎమెమ్మెల్యేగ గెలిచిన చిరుమర్తి లింగయ్య కోమటిరెడ్డికి దగ్గర అనుచరుడే. ఆయన 2014లో ఓటమిపాలైనా 2018లోను లింగయ్యకే టికెట్ వచ్చేలా చక్రం తిప్పారు. ఆ ఎన్నికలలో గెలిచిన లింగయ్య ఆ తరావ్రత బిఆర్‌ఎస్‌లో చేరడంతో ఇక్కడ కొత్త నాయకులను తయారు చేశారు. దైద రవీందర్ అను నాయకుడిని ఎన్నికలలో అవకాశం ఇప్పిస్తానని తన వెంట తిప్పుకున్నారు. రెండు మూడు నెలలుగా మాజీ ఎమ్మెల్యే వేదాను వెంకయ్య తనయుడు వేదాసు శ్రీధర్‌ను కూడా అభయహస్తం ఇచ్చి వెంట తిప్పుకుంటున్నారు. ఈలోగా మారిన రాజకీయ సమీకరణాలలో బిఆర్‌ఎస్‌లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌లోకి రావాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నా..కోమటిరెడ్డి పచ్చ జెండా ఊపని కారణంగానే ఇంకా ఆయన చేరిక డైలమాలో ఉందని చెపుతున్నారు.

## దేవరకొండ, మిర్యాలగూడెంలోను..

మరోవైపు ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్‌కు దాదాపు టికెట్ ఖరారవతుందని అంతా భావిస్తున్న తరుణంలో కిషన్‌నాయక్ అనే మరో నాయకుడు పోటీగా తయారయ్యారు. కిషన్‌నాయక్ కోమటిరెడ్డి ఆశీస్సులతోనే దేవరకొండలో రాజకీయాలు మొదలు పెట్టారని చెపుతున్నారు. ఇక మిర్యాలగూడెంలో కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. కానీ ఇక్కడ అడ్డం పడుతూ..మున్సిపాల్టీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌ఆర్)కి అండగా నిలిచి టికెట్ పోటీదారునిగా తయారు చేశారు. ఇలా మెజార్టీ అసెంబ్లీ నియోజకవర్గాలలో వేలుపెడుతున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చుట్టూనే ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయం నడుస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :**జిల్లా కలెక్టరేట్ సమావేశపు మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రజల నుండి 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే



పరిష్కరించాలని వారు జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందులో రెవెన్యూ శాఖ 12, మున్సిపాలిటీ 2, జిల్లా పంచాయతీ, పోలీసు శాఖలు ఒక్కొక్కటి



చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు

**-రాష్ట్రంలో అమలువుతున్న పథకాలు దేశానికే ఆదర్శం**

**-రెండుసార్లు రుణమాఫి చేసిన ఘనుడు ముఖ్యమంత్రి కేసిఆర్**

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్**





*పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్11,ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజుగా చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు, సోమవారం నాడు మండల కేంద్రంలో పిఏసీఎస్ ఆద్వర్యంలో చేపట్టిన రైతుల రుణమాఫి హక్కు పత్రాలను అందజేయడానికి, నూతన ఉప కార్య నిర్వాహక ఆంజనీర్ కార్యలయం ప్రారంబోత్స వాన్నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన దశాబ్ది కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు లక్ష రూపాయల రుణమాఫి చేసిన ఘనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టి రైతులను రాజుగా నిలబెట్టాడని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమా పథకాలు,చేస్తున్న అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్, రైతుభీమా, రైతుబంధు, కళ్యాణాలక్ష్మి, షాధీముభారక్,¯ ౦తులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్స్ింహ్మా, స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్, డీఈ కె,రామచంద్రారెడ్డి,ఏఈ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచులు మునగాల అంజిరెడ్డి,శీలం శేఖర్‌రెడ్డి, శివాజీ, ఎంపిటీసీ ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బని ్సలాల్, బీసిసెల్ మండల అద్యక్షుల బోడ్డుపల్లి మహేందర్, వైస్ చైర్మన్ శ్రీను,పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణిపాల్‌రెడ్డి, మద్దిమడుగు కర్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**-రెండో విడత గోర్రెల పంపిణీని వేగవంతం చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న గోర్రెల పంపిణిలో పిఏపల్లి మండల కేంంద్రదలో రెండో విడతలోని లబ్దిదారులకు నేటి వరకు అందలేదని ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంబందించిన అధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులకు అందేలా చూస్తామన్నారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోర్ల సైదమ్మశ్రీనివాస్,బోల్లిగోర్ల కొండల్,గోర్ల వెంకటయ్య,బోల్లిగోర్ల కోటేష్ తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది: ఏడీఏ రవీందర్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11:* రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, ఎవరూ అందోలన చెందాల్సిన అవసరం లేదని, అవసరం మేరకు యూరియా తీసుకోవాలని వ్యవసాయ శాఖ హాలియా డివిజన్ ఏడీఏ రవీందర్ అన్నారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ హాలియా వ్యవసాయ డివిజన్‌లో గత ఏడాది 1.20 లక్షల ఎకరాల్లో పత్తి, 1.18 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని, అనావృష్టి కారణాల వల్ల సాగర్ జలాదానికి సరిపోను నీరు రాకపోవడంతో రైతులు బొర్ల కింద 1,03,044 ఎకరాల్లో వరి, 1,00,195 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, కొంత మంది రైతులు కందులు, మిర్చీ సాగు చేస్తున్నారని వీటితో పాటు బత్తాయి, ఫామాయిల్ తోటలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. ఇటీవల వర్షాలు కురవడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ పెరిగిందన్నారు. ఇప్పటి వరకు సాగర్ నియోజకవర్గంలో రైతులకు 6,525 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు, ప్రతి రోజు మండలానికి 40 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పుకార్లు నమ్మవద్దని అవసరం మేరకు యూరియా



తీసుకోవాలని కోరారు. ఈనెల 10న జిల్లా కలెక్టర్ యూరియాపై అధికారులతో సమీక్షించడంతో పాటు హాలియా డివిజన్‌కు అదనంగా యూరియాను కేటాయించారన్నారు. రైతులు ఎవరూ క్యూ కట్టాల్సిన పని లేదని, రైతులందరికి సరిపడా యూరియా ఉందన్నారు. యూరియా కొరత ఉందని చెప్పి రైతులు ఏడాదికి సరిపోను యూరియాను ఇప్పుడే కొనుగోలు చేసి ఇంట్లో స్టాక్ చేసుకోవద్దని సూచించారు. సమావేశంలో హాలియా ఏవో సంతోషి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు

### దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

*డిండి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త* తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.డిండి మండల కేంద్రంలో బోనాల(పోచమ్మ)పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామదేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంతమన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు.అభివృద్ధి, వ్యాపారరంగాల్లో దేవరకొండ నియోజకవర్గం దూసుకు పోతున్నదని వెల్లడించారు.ప్రజలకు ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించి పాడిపంటలతో తులతూగేలా చల్లని ఆశీస్సులు అందజేయాలని ఆయన వేడుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించేలా ప్రార్థించానని చెప్పారు.ఈకార్యక్రమంలో మండల భారాస అధ్యక్షులు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, పిఏసియస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, డిండి సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, డిండి ఎంపీటీసీ ఋషిపాక వెంకటయ్య, భారాస నాయకులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గిరమోని శ్రీను, మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్,బలుముల తిరుపతయ్య,దొంతినేని భగవంత రావు,ఎంఏకలీం, గుర్రం సురేష్, ఎండి రషీద్, బాలయ్య పాల్గొన్నారు.



## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే నోముల భగత్

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11:* రాష్ట్రానికి పెట్టుబడులు, స్థానికులకు ఉపాధి లక్ష్యంతో విదేశీ పర్యటనను ముగించుకొని స్వ రాష్ట్రానికి వచ్చిన ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ను సోమవారం ప్రగతి భవన్‌లో సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసంద ర్భంగా నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై, రాజకీయ పరిస్థితులపై కేటీఆర్‌తో చర్చించారు.



## పొరుగు సేవల ఉద్యోగుల నిరసన

*నడిగూడెం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న పొరుగు సేవల ఉద్యోగులు(అవుట్ సోర్సింగ్) సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సర్వీస్ క్రమబద్ధీకరించి పే స్కేల్ వర్తింపజేయాలని, ఏజెన్సీలను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు విజయ, ఆకుల రాజీవ్, నాగరాజు, శ్వేత, శ్రీనివాసరావు, సత్యం, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

*అనంతగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ విభాగం అధ్యక్షుడు రాజ్‌దేశ్‌పాండే అభీష్టానుసారం ఏకాదశి పర్వదిన సాయంత్రం సందర్భంగా తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శివరామకృష్ణ భజన మండలి ఖమ్మం వారు భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, యరసాని కుమార్, దండు రమేష్, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసుల క్రమబద్దీకరణ కోరుతూ నిరసన

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



దశాబ్దానికి పైగా వివిధ శాఖల్లో పని చేస్తున్న తమ సర్వసులను రెగ్యుల రైజ్ చేయాలని కోరుతూ సోమవారం మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఆర్ట్స్ బ్లాక్‌లో 43 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసనను వ్యక్తం చేశారు.ఔట్‌సోర్సింగ్ విధానంలో జరుగుతున్న శ్రమదోపిడీ, మానసిక ఒత్తిడి కుంగుబాటు విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంజియు అధ్యక్షులు శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పట్టేటి నాగయ్య, కడారు ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**

యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధం గా ఉంటుందని బ్యాంకు జోనల్ హెడ్, చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్‌రావు, జనరల్ మేనే జర్ ఎం. రవీంద్రబాబు, బ్యాంకు రీజనల్ హెడ్ హనుమంతరెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉన్న బ్యాంకు బ్రాంచ్‌ను సోమవారం నూతన ప్రాంగణం లోకి మార్పు చేశారు. పట్టణ డిఎస్పీ ప్రకాష్, పట్టణ సిఐ రాము, ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రుణ, డిపాజిట్ పథకాలను బ్యాంకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే మారుతున్న



ఆర్థిక వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పట్టణంలో వారి యొక్క ఖాతాదారుల కోసం కస్టమర్ ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రస్తుతం ఖమ్మం రీజనల్ ఆఫీస్ మొత్తం రూ. 3 వేల కోట్లకు పైగా డిపాజిట్లు కలిగి రూ. 5 వేల కోట్లకు పైగా రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. బ్యాంకు ఎల్లప్పుడూ ఖాతాదారుల ఉన్నతి కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వయం సేవా సంఘాలకు రూ. 20 కోట్ల రుణాలు, ఇతర ఖాతాదారులకు రూ. 50 కోట్ల రుణాలు, గృహ, బంగారం, పారిశ్రామిక, వ్యవసాయ రుణాలను మంజూరు చేశారు. రైస్ మిల్లులకు వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పథకాల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రవీంద్ర, బ్రాంచ్ మేనేజర్ సౌజన్య, డిప్యూటీ రీజనల్ హెడ్ ప్రకాష్‌బాబు, డిప్యూటీ రీజనల్ హెడ్ సుందరకృష్ణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జెవీరావు, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.




## దొంగరి కమలమ్మ మృతి భాదాకరం

**మునగాల, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**



దొంగరి కమలమ్మ మృతి భాదాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంక ట్రాం పురం గ్రామ సర్పంచ్ దొంగరి రమా శ్రీనివాస్ తల్లి కమలమ్మ మృతి చెందగా ఆయన ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దారా ప్రసాద్‌రావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బూసి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ కీత వెంక టేశ్వర్లు, గోవర్ధన్, నర్సింహరావు, నాగయ్య, లక్ష్మీనారాయణ, వీరభ ద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని మహాలక్ష్మి దేవాలయ ఆవరణలో దేవాలయానికి సంబంధించి నూతన కమిటీని గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా యాదా గురునాథం, ఉపాధ్యక్షులుగా బాలెబోయిన వెంకయ్య, కోశాధికారి యాదా ఉపేందర్‌లను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని గ్రామస్తులు, నాయకులు పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన నాయకులు, గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు,



మాజీ సర్పంచ్ పూసపాటి రామారావు, బాలెబోయిన వేలాద్రి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ గుండపునేని ప్రభాకర్‌రావు, మాజీ డైరెక్టర్ గాయం శ్రీనివాసరావు, బత్తుల లచ్చిరెడ్డి, పులి సులోచనరావు, వేనేపల్లి నర్సింహరావు, బాలెబోయిన తిరు పతయ్య, కాసాని ఉపేందర్‌రావు, వీరంకి తిరుపతయ్య, కె. సత్య నారాయణ, చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా దీక్ష

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కోదాడలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమ వారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఒగుగంటి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావులు మాట్లా డుతూ ప్రజల్లో తిరుగుతూ ప్రజల మధ్యనే ఉన్న 73 సంవత్సరాల వృద్ధుడు చంద్రబాబునాయుడు అని, అర్ధరాత్రి నిద్ర లేపి రెండు రోజుల పాటు విచారణ పేరిట వేధించి జైలుకు పంపడం జగన్ ప్రభుత్వ నియంత ధోరణిని తెలియజేస్తుందని విమర్శించారు. తక్షణమే చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నంబూరి సూర్యం, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, నల్లగొండ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొల్లు నరసయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, గురవయ్య, గుండు నాగేశ్వరరావు, వేమూరు సురేష్, డాక్టర్ పూర్ణశంకర్, వేమూరి శ్రీను, మైకు నాగులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

**అనంతగిరి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**



అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టియుడబ్ల్యుజెహెచ్ 143 అనంతగిరి మండల అధ్యక్షుడు నకిరేకంటి నాగేంద్రబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడాలని ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వంతో మాట్లాడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్య క్షులు బూర సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు, గుడిమెట్ల రామకృష్ణ, తూనం సాయితేజ, నకిరేకంటి కరుణాకర్, టి. సత్యనారాయణ, మురళి, ఉపేందర్, వినయ్‌కుమార్, జి. రాము, సతీష్, రవి, ఇరుగు వెంకటేశ్వర్లు, శ్రీరామ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**



ఉద్యమకారులకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అక్టోబర్ 1న కోదాడలో జరిగే గద్దరన్న యాదిలో సంస్మరణ సభకు యువత కదం తొక్కాలని ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి నాయకులు కందుల మధు పిలుపునిచ్చారు. నడిగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులు ఏకం కావాలన్నారు. ఉద్యమకారులను గుర్తించిన రాజకీయ పక్షాలకే తమ మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమ తొలిదశ నుండి మలిదశ వరకు జీవిత కాలం త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాల్లో 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమరుడైన నడిగూడెం విద్యార్థి నాయకుడు కనకరాజు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడని, పోరాటానికి చిహ్నంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, మోసిన్, మురళి, వినోద్, రవినాయక్, వీరబాబు, నవీన్, గోపి, క్రాంతికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు సాధించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**

తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ గట్టు గోపాలకృష్ణయ్య స్మారక స్థూపం వద్ద మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారం నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందన్నారు. ఎంతో మంది అమరులయ్యారన్నారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు మస్తాన్, కేశగాని భద్రయ్య, సర్దార్, వెంకటరెడ్డి, సతీష్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, నాగయ్య, శ్రీను, నజీర్, మహేష్, లక్ష్మారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.




## అందుబాటులో యూరియా

**నడిగూడెం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)**



స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ పుట్టా రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 11 వరకు 160 టన్నుల యూరియాను రైతులకు అందజేశామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి అవసరం ఉన్న రైతులకు యూరియా అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సహకార సంఘానికి వచ్చి కావాల్సిన యూరియా తీసకెళ్లవచ్చన్నారు.

## అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



తమలో ఒకరిగా ప్రతి ఇంటి కష్టాలు తీరుస్తున్న కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న చిరుమర్తి లింగయ్యకు ప్రజలు తప్పక పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్.సోమవారం శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో ఆయన ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మోదటి స్థానంలో నిలపడానికి నిత్యం కృషి చేస్తున్న బిఆర్ఎస్ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, మండల పట్టణ నాయకులు తదితరులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు దుర్మార్గపు చర్య

### టిడిపి భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి

కట్టంగూర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ చేయడం ఒక దుర్మార్గపు,హేయమైన చర్య అని తెలుగుదేశంపార్టీ టిడిపి భువనగిరి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డివిమర్శించారు. ఈమేరకు సోమవారం ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కనీసం ముందస్తు నోటీస్ ఇవ్వకుండా, ఎటువంటి విచారణ లేకుండా, అర్ధరాత్రి అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసి జైల్లే వేశారని జగన్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఎపిలో జగన్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందని, చంద్రబాబునాయుడు అరెస్టు చేసి జైలుకు పంపడం రాజకీయకక్షలో భాగంగా చేసిందేనన్నారు. జగన్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి చట్టాన్ని ఉల్లగించి, అక్రమ కేసులను పెడు తున్నారని విమర్శించారు. చంద్రబాబును బేషరత్‌గా విడుదల చేయకపోతే భవిష్యత్‌లో జగన్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. చంద్రబాబును జైలుకు పంపి జగన్ రాక్షసానందం పొందుతున్నాడని శ్రీధర్‌రెడ్డి విమర్శించారు.

## అంగన్‌వాడి టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

### సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాటి టీచర్ల నిరవధిక సమ్మె



**నకిరేకల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** అంగన్‌వాడి టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ సిఐటియూ అనుబంధం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిశెట్టి నాగమణి డిమాండ్ చేశారు. అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో సోమవారం చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ ధనమ్మ, లక్ష్మి, శోభారాణి, సరిత, అండాలు, లుర్దుమేరి, లలిత, జయమ్మ, అరుణ, సుమిత్ర, చంద్రమ్మ, మంగ, కవిత, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

### ...పల్లా దేవేందర్‌రెడ్డి

చింతపల్లి,11సెప్టెంబర్,ప్రభాతవార్త:

అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని , కనీస వేతనం 26వేలు ఇవ్వాలని మునుగోడు మాజి ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణల పిలుపుమేరకు ఏఐటియుసి ,సిఐటియు జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగాప్రారంభైన సమ్మెలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంముందు అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చినా అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు.ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా విచ్చినం చేయాలనుకోవడం తగదని అన్నారు.అంగన్వాడీలను ప్రభుత్వ పరం చేయాలని, కనీస వేతనం 26వేలు,పనిభారం తగ్గించాలని, ప్రమాదభీమా, రిటైర్మెంటు బెనిఫిట్స్,హెల్త్‌కార్డులు తదితర సౌకర్యాలు కల్పించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్ల వెంకటయ్య,



ఏఐటియుసి అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షులు శాంతకుమారి, సరిత, అంజలి, యాదమ్మ, రమణ, స్వరాజ్యం, వీణ, వెంకటమ్మ, పద్మ, బక్కమ్మ,విజయ, శోభ, లక్ష్మి, విఘ్నేశ్వరి, జయమ్మ, వీణ, శిబరాని, రజిత, రజిత, సులోచన. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పండుగ మహోత్సవం

### ..పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న ప్రజలు

దేవరకొండ,11సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని కాచారం గ్రామంలో ఊరుపక్కనే ఉన్న గ్రామ దేవత పెద్దమ్మతల్లి పండుగను సోమవారం గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లేదా మూడేళ్లకు ఒక మారు గ్రామంలో ఈ పెద్దమ్మతల్లి మహోత్సవం సాంప్రదాయకంగా నిర్వహిస్తున్నట్లు ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి , లింగమయ్య స్వామి గుడి వద్దకు ప్రజలు మూకుమ్మడిగా తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండేలా దీవించాలని పెద్దమ్మతల్లి ,లింగమయ్య స్వామిని వేడుకున్నారు. అదేవిదంగా మొక్కులు తీర్చుకున్నారు. ఈ పెద్దమ్మ తల్లి పండుగ గత వారం రోజుల నుండి డప్పు వాయిద్యాలతో ఊరంతా భక్తి శ్రద్ధలతో సంతోషంగా గ్రామ పెద్దల సమక్షంలో అంగరంగవైభవంగా జరుపుకున్నారు. గ్రామ



ప్రజలు ఆడపడుచులు, బంధుమిత్రులను పండగకు ఆహ్వానించి వారందరితో కలిసిపండుగ జరుపుకున్నారు.దీంతో ఊరంతా సందడిగా మారింది.చిన్నా పెద్ద తేడా లేకుండా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడవోని ఇద్దయ్య, సుక్క శ్రీను, నోముల అంజయ్య,నోముల కొండయ్య,నోమల బాలకృష్ణ,బైకని లింగమయ్య, జక్కుల జంగయ్య, పోతురాజు కృష్ణ,అబ్బనోని వెంకటయ్య, అబ్బనోని యాదయ్య, చింతల యాదయ్య, అంబోజు నగేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కక్షపూరిత చర్యతోనే బాబు అరెస్టు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త



టిడిపి అధ్యక్షుడు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ ఆయనను అరెస్టు చేసి జైలుకు వెళ్ళేలా చేశారని, తమకు న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉందని త్వరలోనే చంద్రబాబునాయుడు విడుదల అవుతారని నార్కట్‌పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాదయ్య మాట్లాడుతూ ఏపీలో ప్రజాస్వామ్య చీకటి రోజుగా నిన్నటిరోజును వర్ణించవచ్చని, ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణ, వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకతలపై నుండి దృష్టి మళ్ళించడానికే జగన్ ప్రభుత్వం ఇటువంటి చర్యలు పాల్పడుతుందని , దీనికి ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.త్వరలో ఎలాంటి మరక లేకుండా ఆయన విడుదల అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు చెన్నారు సత్తయ్య, చిరుమర్తి సైదులు, చింత లక్ష్మణ్, బొబ్బలి మల్లేశం, బొల్లెద్దు రామలింగం, లింగాల నరేందర్ , శివ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త

తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలంటూ విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు గత 140 రోజులుగా చేస్తున్న నిరసనను తీవ్రతరం చేస్తూ ప్రారంభించిన పెన్ డౌన్ చాక్ డౌన్ నిరసన కొనసాగుతూ ఉంది.విశ్వవిద్యాలయం ఆవరణలో టెంటు వేసుకుని నిరసన తెలుపుతూ న్యాయమైన తమ డిమాండ్‌ను ప్రభుత్వం స్పందించి క్రమబద్ధీకరించాలని కోరారు.ప్రభుత్వం చర్యలు చేపట్టే వరకే తమ నిరసనలు వివిధ రూపాల్లో కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రామచంద్రుడు, రవీందర్ రెడ్డి, మౌనిక, శంకరాచారి, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, అమరేందర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిర్బంధాలు ప్రయోగించినా ఐక్యంగా ఉద్యమిస్తాం: సీఐటీయు

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 11:



అంగన్‌వాడీ టీచర్స్, అయాలు అనేక సమస్యలతో సతమతమవుతూ శాంతియుతంగా సమ్మె చేస్తుంటే పాలకులు ప్రభుత్వ అధికారులు నిర్బందాలు ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎన్ని నిర్బందాలు చేసినా సమస్యలు పరిష్కరించేంత వరకు వెనుకబడుగు వేయమని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం హాలియాలో పెద్దవూర ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్స్, అయాలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలపై సంబందింత మంత్రి సత్యవతిరాథోడ్ చర్చలు జరిపి ఇచ్చిన హామీలను అమలు చేయక, హామీ ఒకరకంగా ఇచ్చి తక్కువతో జీవో జారీ చేశారని ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు ఉన్నారనిఇ వీరందరినీ రెగ్యులరైజ్ చేసి కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం అనేక కుట్రలు కుతంత్రాలు పన్నారని అవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని ఇతర ప్రజా సంఘాలతో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మనెమ్మ, సుగుణమ్మ, యాదమ్మ, అచ్చమ్మ, శారద, సైదమ్మ, వెంకటమ్మ, రజిత, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం

**.....డాక్టర్ శ్రీదేవి**

*చింతపల్లి,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్లు చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మంగళవారం ప్రారంభించనున్నట్లు ఆమె సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడమే ఆరోగ్య మహిళా కేంద్రాల లక్ష్యం అని అన్నారు.వీటి ద్వారా 8 విభాగాలలో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్స పూర్తి ఉచితంగా అందించేందుకు దోహదపడతాయని అన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో



ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఆరోగ్య మహిళా కేంద్రం పట్ల విస్తృత ప్రచారం నిర్వహించి మహిలలందరికీ వైద్యసేవలు అందేవిదంగా కృషి చేస్తారన్నారు. ప్రాథమిక డయాగ్నస్టిక్, క్యాన్సర్,స్క్రీనింగ్, సూక్ష్మ పోషకాల లోపాలు, కుటుంబ నియంత్రణ, మెనోపాజ్,యూరిన్ ఇన్‌ఫెక్షన్ తదితర వైద్య పరీక్షలు ఆరోగ్య కేంద్రంలో చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పైలాన్‌లో కిరాణా షాప్ దగ్ధం

**సాగర్‌లో అనుమానస్పదంగా దగ్ధం**

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త):*

పైలాన్ కాలనీలోని కిరాణా షాప్ దగ్ధమైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే పైల్వాన్ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరి కిరాణ దుకాణం యజమాని రామలింగేశ్వర్‌రావు ఆదివారం రాత్రి యధావిధిగా దుకాణం మూసి వెళ్ళాడు. సోమవారం తెల్లవారుజామున దుకాణం దగ్ధమవుతుందని స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే దుకాణం వద్దకు వచ్చి చూడగా దుకాణం నుండి దట్టమైన పొగలు వస్తుండడంతో వెంటనే దుకాణం తలుపులు తెరిచి చూడగా ఫ్రిడ్జి,కౌంటర్, ఇతర సామాగ్రి కాలిపోయాయని స్థానికుల సహాయంతో మంటలను ఆపివేశామని తెలిపారు.లక్షరూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ఈవిషయంపై పోలీసులకు సమాచారం ఇవ్వగా స్థానిక సిఐ బీసన్న సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక బిఆర్ఎస్ నాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేస్తామని అన్నారు.

ఇటీవల కొంతకాలంగా అనుమాన స్పదంగా దగ్ధమైన సంఘ టనలు చోటు చేసుకుంటున్నాయి. పైలాన్ గాంధీ బజార్ కోడి శ్రీను వ్యక్తి టైలర్ షాప్ దగ్ధం కావడంతో మిషన్లు, కౌంటర్, గిరాకీబట్టలు సైతం కాలిపోయిన సంఘటనలు చోటు చేసుకుంది. పైలాన్ రామాలయంలో వీధిలో గడియారం మెకానిక్ షాప్ యజమాని అజయ్ముద్దిన్ దుకాణం తగలబడిపోవడం,గతంలో సీటైపు నివాసగృమం కాలిపోయిన సంఘటన పాటకులకు విధితమే.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సిసి కెమెరాలు ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉండేది.



# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాలు

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగని ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బోనాల పండుగను పురస్కరించుకుని ముత్యా లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచులుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం కేవలం తెలంగాణకే సొంత మన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. అభివృద్ధి, వ్యాపార రంగాల్లో దేవరకొండ నియోజకవర్గం దూసుకుపోతుందని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సిఎం కెసిఆర్‌ను మరోసారి దీవించేలా చూడాలని ప్రార్థించానని తెలిపారు.



ఆయన వెంట రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ రవీంద్రనాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, కొడిదాల వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ దీప్లానాయక్, తోటపల్లి కృష్ణ, భూతరాజు సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా కాటమయ్య బోనాలు

*చింతపల్లి,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సోమవారం కాట మయ్య సురబామ్మ బోనాల పండుగలను ఘనంగా నిర్వ హించారు. గ్రామంలో మహిళలు, రైతులు గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వ హించి బోనాలు సమ ర్పించారు. మహిళలు బోనా లతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు, వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్వేత శ్రీశైలంగౌడ్, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారోత్సవాలు

*డిండి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 75 వారోత్సవాల సందర్భంగా సోమవారం డిండి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా ప్పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనుద్దీన్, జిల్లా సమితి సభ్యులు బుచ్చిరెడ్డి ,పార్లపల్లి కేశవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోరటి వెంకటయ్య, ఎస్‌కనకాచారి, తిప్పర్తి విజేందర్‌రెడ్డి,ఎండి సలీం ,నారయ్య నూనె రామస్వామి, కేశవులు, బి.శైలేష్, నూనె వెంకటేశ్వర్లు, బి.లింగమయ్య,వినయ్,సైదులు సుందరమ్మ,శంకర్ పాల్గొన్నారు.




**నల్లగొండ వార్త**

## బీబీనగర్‌లో జాతీయ రహదారిపై ఫుటోవర్ బ్రిడ్జీ ఏర్పాటు చేయాలి : కాంగ్రెస్ నేత పచ్చిమట్ల

*బీబీనగర్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



బీబీనగర్ పట్టణంలో వరంగల్-హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఫుటోవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వి లేకర్లతో మాట్లా డుతూ పట్టణ ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్_ం పలు మార్లు జాతీయ రహదారి అటు వైపు.. ఇటు వైపు రాకపోకలు సాగిస్తుంటారు. జాతీయ రహదారి దాటాలంటే పట్టణ ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని దాటాల్సి వస్తుందని, పలు సందర్భాఆల్లో ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలను పొగొట్టుకున్నారన్నారు. ఎమ్మెల్యే పైళ్ల కళ్ల ముందు పలు ప్రమాదాలు చోటు చేసుకుని ప్రాణాలు పొగొట్టుకున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినధులు ఫుటోవర్ బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్‌లో పట్ట పగలే రెచ్చిపోయిన హిజ్రాలు


*చౌటుప్పల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో సోమవారం పట్ట పగలే హిజ్రాలు రెచ్చిపోయారు. లింగోజిగూడెంకు చెందిన ఊదరి రమేష్ తన మోటార్ సైకిల్‌పై గ్రామం నుంచి చౌటుప్పల్‌కు వస్తున్నాడు. జాతీయ రహదారిపై ఉన్న ఎన్‌హెచ్-9 హోటల్ సమీపంలోకి రాగానే నలుగురు హిజ్రాలు రోడ్డుపై మోటార్ సైకిల్‌పై వస్తున్న రమేష్‌ను అటకాయించారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేవని తెలుపడంతో మెడలో ఉన్న బంగారు గొలుసును అపహరించుకెళ్లారు. ఈ మేరకు బాదితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ యాదగిరి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

**.... రవీందర్‌గౌడ్**

*చింతపల్లి,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



చంద్రబాబు అరెస్టు అక్రమం,అప్రజాస్వామికం హేయమైన చర్య అని చింతపల్లి టిడిపి మండల అధ్యక్షుడు యాచారం రవీందర్‌గౌడ్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపి సిఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి పక్షాలను అణచివేస్తూ ,సంబందిత నేతలను నిరంతరం వేధిస్తున్నారని ఆరోపించారు.తనకు నచ్చనివారిపై నిర్థోషులైనా అక్రమ అరెస్టులతో భయబ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు ఎలాంటి తప్పు చేయని చంద్రబాబుకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎందుకు అరెస్టు చేశారని ఏపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇది వైకాపా పరాకాష్టకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల టిడిపి అధికార ప్రతినిధి,మాజి సర్పంచ్ కొమ్ము యాదయ్య,జాంభవ, జిల్లా నాయకులు ఉప్పల రమేష్, సిద్దగోని నర్సింహ, దోటి సంతోష్,రెడ్డగోని పెద్దయ్య,ఏదుల సాలయ్య, ఎల్లంకి శ్రీను, మానుపాటి అంజి ,నామాని శ్రీను, గుర్రం ఈదయ్య, కుర్మేటి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకిరిస్తున్న బిజెపి

## : సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం




*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

భూమి, భుక్తి, విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ మతం రంగు పులిమి వక్రీకరించడం సిగ్గు చేటని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వార్షిక ఉత్సవాల సందర్భంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం ఆనాడు సాయుధ పోరాటం జరిగిందని, ఈ పోరాటంలో ఎంతో మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తు చేశారు. భూస్వాములు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో 4 వేల మందికి పైగా అమర వీరుల నెత్తురుతో తెలంగాణ నేల తడిసిందని గుర్తు చేశారు. నాటి సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా వర్ణిస్తూ బీజేపీ చరిత్రను వక్రీకరిస్తుందని ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న అమరవీరులకు పెన్షన్లు రాకుండా అడ్డుకున్న బీజేపీ నేడు అమరవీరులను స్మరించడమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట ఘన చరిత్ర కలిగిన గుండ్రాంపల్లి గ్రామ చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో సాయుధ రైతాంగ పోరాట అమరవీరులను స్మరించిన కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే సెప్టెంబర్ 17ను అధికారకంగా నిర్వహిస్తామని చెప్పి నేడు జాతీయ సమైక్యత పేరుతో ర్యాలీలు నిర్వహించడం అమరవీరులను అవమానించినట్లేనని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి గుండ్రాంపల్లి కేంద్రమని, ఈ గ్రామంలో వందల మంది యోధులను రజాకార్లు హతమార్చి పాత బావిలో పూడ్చి వేశారని అందుకు గుర్తుగా నిర్మించినదే అమరవీరుల స్తూపం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్గూరి నరసింహ, గురిజ రామచంద్రం, నల్లప్పరాజు, రామలింగయ్య, జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు, సతీష్, సురిగి చలపతి, ఎండి అక్బర్, పెండ్యాల శంకర్, జిల్లా సత్యం, ఎండి జహంగీర్, జిల్లా యాదయ్య, లాలు, మాజీ జడ్పీటీసి గోసుకొండ లింగయ్య, పల్లె యాదయ్య, బరిగెల వెంకటేష్, జిల్లా లక్ష్మయ్య, బొబ్బల శంకర్‌రెడ్డి, కేతరాజు అంజయ్య, బొడిగె బక్కశెట్టి, సర్గాల అశోక్, ఏర్పుల రాములు, రెడపాక శేఖర్, సిహెచ్. ఊషయ్య, షరీఫ్, వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బీఎస్పీ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్‌గా మునుగోటి సత్తయ్య

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



బీఎస్పీ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్‌గా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన మునుగోటి సత్తయ్య నియమితులయ్యారు. ఈ మేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎని ్నకల్లో నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, జిల్లా, నియోజకవర్గ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మూసీ రిజర్వాయర్ కుడి కాలువ లీకేజిలను అరికట్టలేని ఆధునీకరణ పనులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : నూనె వెంకట్‌స్వామి

*కేతేపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*

మూసీ రిజర్వాయర్ కుడి కాలువ లీకేజిలను అరికట్టలేని ఆధునీకరణ పనులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నూనె వెంకట్‌స్వామి అన్నారు. రూ.50కోట్ల పెట్టుబడితో చేపట్టిన మూసీ ఆధునీకరణ పనులు పూర్తి నాసిరకంగా నిర్మాణం సాగించడం వలన మూసీ కుడి కాలువ అసాంతం పెద్ద పెద్ద లీకేజీలతో పంట పొలాలకు అందించవలసిన విలువైన సాగునీరు కాసనగోడు కేతేపల్లి మధ్యలో వృధాగా పోతోందని ఈ నాసిరకం పనులపై ఉన్నతాధికారులు ఉన్నతస్థాయి విచారణ చేపట్టి గుత్తేదారు మరియు సంబంధిత అధికారులపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏలిన ఈపదేళ్ళలో కాసనగోడు కేతేపల్లి రోడ్డు గుంతలమయమై వెళ్ళలేని స్థితిలో అఘోరిస్తోందని ప్రజా పోరాట సమితి (పిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్‌స్వామి అన్నారు. సోమవారం కేతేపల్లి మండలంలోని కాసనగోడు నుండి కేతేపల్లి మధ్యలో ప్రధాన కుడి కాలువకు పడిన లీకేజిల పరిస్థితులను పరిశీలించారు. త్వరలో నీటి పారుదల శాఖ (ఐబి) ఎస్ఈ దృష్టికి ఈవిషయాన్ని ఆయన తీసుకు పోతున్నట్లు ఆయన తెలియజేశారు. వీరితో పాటు పిఆర్‌పిఎస్ నాయకులు ఎర్రమాద శ్రీనివాస్‌పటేల్, ఎలిజాల నాగరాజు, రాచకొండ సైదులు గౌడ్, మద్దికుంట్ల భాస్కర్ ప్రజాపతి ఉన్నారు.



## రైతుల ఖాతాలలో రుణమాఫి డబ్బులు జమ

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



2018 రైతు రుణమాఫీకి సంబంధించి పూర్తి లోన్‌ను చెల్లించిన వారికి వచ్చిన రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేసి సంబంధించిన రసీదును వారికి అందజేశారు యల్లారెడ్డిగూడెం పిఎసిఎస్ చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి .కార్యక్రమంలో సంఘం సెక్రటరీ చిక్కుళ్ళ వెంకటయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బైబై కెసిఆర్ బైబై బిఆర్ఎస్

### కెసిఆర్ చేసిన మోసాలపై పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన దైద రవీందర్

*నకిరేకల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:*



నకిరేకల్ నియోజకర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టిన తిరగబడదాం తరిమికొడదాం కెసిర్ చేసిన మోసాలపై పోస్టు కార్డు ఉద్యమాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ప్రారంభించారు. గత పది సంవత్సరాలనుండి కెసిఆర్ తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన విధానం గురించి ప్రజలకు వివరిస్తూ కెసిఆర్ చేసి మోసాలను పోస్టు కార్డుపై ముద్రించి ప్రగతి భవన్‌కు పంపే కార్యక్రమాన్ని నకిరేకల్‌లో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో చింత శ్రీనివాస్ యాదవ్, యండి యూసుఫ్, మహిళా కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ, కాంగ్రెస్ నికిరేకల్ టౌన్ అధ్యక్షులు చనగోని రాజశేఖర్ గౌడ్, లెనిన్, వంటెపాక ప్రసాద్, దైద సురేష్, వంటెపాక నక్షత్, నర్సింగ్, మహేష్‌గౌడ్, గిరి, శ్రవణ్, మొహమ్మద్ జావీద్‌పాషా, చనగోని నాగరాజు, చెరుపల్లి సైదులు, మాచర్ల శేఖర్, మధు, పల్లపు ముత్యాలు, పట్టేటి వెంకటేశ్, పశుపతి, జంపాల క్రాంతి కుమార్, నల్లగొండ మహేష్, పందిరి సతీష్, జక్కల జానీ, కొలను మల్లయ్య, సంబాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగాదేవి, పెద్దమ్మ అమ్మవార్లకు రాశి బోనం సమర్పణ

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గంగాదేవి, పెద్దిరాజు పెద్దమ్మ దేవాలయంలో యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుక సోమవారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. అందంగా అలంకరించిన బోనాన్ని ఎత్తుకుని యాదవ కులస్తులు గ్రామ దేవతల ఆలయానికి సమర్పించేందుకు బయలుదేరారు. అనంతరం బోనం కుండలోని నైవేద్యాన్ని అమ్మవార్లకు సమర్పించి భక్తిశ్రద్దలతో దూప దీపారాధన చేశారు. చల్లంగ చూడు తల్లీ అంటూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, పెద్దగొల్ల సుంకర బోయిన నర్సింహా, ఆవుల నరసింహ, బొడ్డు శ్రీనివాస్, దోటి భిక్షం, బెలిజ సత్యం, మంటిపల్లి నాగరాజు, సాగర్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపన్న హస్తం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన ఈపూరి నర్సింహ్మా పని మీద మునుగోడు వెళ్ళి తన సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా గంగోరిగూడెం వద్ద రోడ్డు ప్రమాదం జరిగి గాయాలపాలవగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య హుటాహుటిన కామినేని ఆస్పత్రికి చేరుకుని ఆయనను పరామర్శించి మెరుగైన చికిత్సకు తన సొంత ఖర్చుతో హైద్రాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు, వైద్యులను సంప్రదించగా రక్తం గడ్డ కట్టి శస్త్రచికిత్స అవసరమని తెలుపగా భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఉషయ్య అన్నారు.

# పిడి యాక్ట్ అమలుపై రాష్ట్ర అదనపు డీజీపీ మహేష్ భగవత్ వీడియో కాన్ఫరెన్స్

**సూర్యాపేట,సెప్టెంబర్11(ప్రభాతవార్త)** : చట్టాన్ని ఉల్లంఘిస్తూ అలవాటుగా నేరాలకు పాల్పడుతూ అక్రమ వ్యాపారాలు, అక్రమ రవాణా చేసేవారు, రౌడీలు, కేడీలు, ప్రజాహార భద్రతకు భంగం కలిగించే వారు, చట్టాన్ని ఉల్లంఘిస్తూ అలవాటుగా నేరాలు చేసే వారు ఇలాంటి వారిపై పోలీసు శాఖ పిడి యాక్ట్ ను అమలు చేస్తూ ఖట్టడి చేస్తుంది అని అదనపు మహేష్ భగవత్ ఐపీఎస్ అన్నారు. ఖఆ యాక్ట్ అమలు చేయడం, నేరస్తులని గుర్తించడం మొదలగు అంశాలపై యాక్ట్ సెల్ హైకోర్టు ప్రత్యేక శ్రీ ముజీబ్ కుమార్ కలిసి ఈరోజు జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా 8 మంది నిందితులపై పిడి యాక్ట్ అమలు చేశామని పిడి యాక్ట్ పెట్టే అవకాశం ఉన్న నేరస్థులని గుర్తించడం కోసం ప్రత్యేక యాక్ట్ సెల్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు , డిఎస్పీలు సిఐలు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.




# గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు



**అనంతగిరి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)** : ప్రజలు ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదని, గులాబి జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వనుపల్లి గ్రామానికిచెందిన నల్ల భూపాల్‌రెడ్డితో పాటు 100 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ పాలనను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కరుడు గట్టిన కాంగ్రెస్ నాయకులు భారీగా బిఆర్ఎస్‌లో చేరుతుండడంతో కాంగ్రెస్ పార్టీ భేజారవుతుందన్నారు. దీంతో ఆ పార్టీకి భారీ షాక్ తగులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్దే ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని, ఆ పార్టీలను నమ్మితే గోసపడుతారన్నారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు చెబుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మధుసూదన్, శ్రీనివాస్‌గౌడ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, యాకోబు, కల వ్రకుంట్ల భిక్షం, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, ఎంపిటిసి మట్టపల్లి సైదులు, ఉపసర్పంచ్ గరిడేపల్లి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు మద్ది ధన్వంతరెడ్డి, పుల్లయ్యగౌడ్, పుల్లారావు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అర్జీలు సత్వర పరిష్కారం చేయాలి : కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు ప్రాధాన్యతనిచ్చి సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుండి కష్టపడి తమ సమస్యలపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరేట్‌కి ప్రజలు వస్తుంటారని ఆయా ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే



**తిప్పర్తి, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):** గ్రామ అభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు అవ్వాలని నల్లగొండ శాసనసభ్యులు కంచర్లభూపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని రాయినిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన సర్పంచ్ మైనంనాగయ్య ఎంపిటిసి ముత్తినేని అనూషనాగేశ్వర్‌రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యం కోసం నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు అనేక మౌలిక వసతులు కల్పించామని సిసిరోడ్లు వైకుంఠధామాలు మన ఊరి మన బడి పాఠశాలలు అధునీకరణ ప్రతిగ్రామానికి ట్రాక్టరు ట్యాంకర్ పల్లె ప్రకృతి వనాలతో గ్రామాలను అభివృద్ధి చేశామని గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు నల్లగొండ నియోజకవర్గాన్ని రూ. 1300కోట్లకు పైగా వెచ్చించి నల్లగొండ అభివృద్ధిలో ముందు ఉండడం ఈ అభివృద్ధికార్యక్రమాలు ఇంకా పూర్తి కావాలంటే మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని నల్లగొండలో మీరు ఆశించిన మార్పు జరిగిందన్నారు. గ్రామపంచాయతీ భవనానికి చుట్టూ ప్రహరీ గోడతో పాటు మోరి రూ.10లక్షలు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తి చేసిన సర్పంచ్ నాగయ్య,ఉప సర్పంచ్ రాములుని అభినందించారు. ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు.ఈకార్యక్రమంలో డిసిసిబి డైరక్టర్ పాశంసంపత్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఏనుగు వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డిరవీందర్‌రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు,కందుల లక్ష్మయ్య, కొమ్ముగిరి ఊదరినవీన్, గ్రామ కార్యదర్శిప్రియాంక, కమ్మంపాటి వెంకన్న, బొస్క మల్లేష్, విశ్వనాదుల ఉమా, స్నేహ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో 14 ఫిర్యాదులు




ఫిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ

**సూర్యాపేట,సెప్టెంబర్011(ప్రభాతవార్త);** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 14 పిర్యాదు వచ్చినాయి, వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జీలను , జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలపై జరిగే వేదింపులు పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగియుండాలి






## -మీనా ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ సదస్సు

## -మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)** : ఆధునిక సామాజిక దోరణి, మహిళా రక్షణకై ఏర్పాటు చేసిన చట్టాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగియుండాలని మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి అన్నారు. సోమవారం పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జెన్‌టియూహెచ్ కిరికులంలో భాగంగా 2023 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్, ఇండక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి హాజరై మాట్లాడుతూ సామాజిక రక్షణ కోసం చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని, ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించబడ్డాయని తెలిపారు. ఎవరు అధైర్య పడవద్దని, మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. మీడియా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ మహమ్మద్ అలీముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకోవాలన్నారు. తమ బంగారు భవిష్యత్‌కు పునాదులు చేసుకోవాలన్నారు. కళాశాల ఛైర్మన్ ఎండి మహిమూద్‌అలీ మాట్లాడుతూ ప్రయోగాత్మకమైన విలువలో కూడిన విద్యను అభ్యసించడంతో రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్‌ఓడి చావూస్ వాణి, స్వాతి, పూజ, కరుణాకర్, యాస్మిన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు కొట్టారు, చెత్త మరిచారు

## ప్రజలకు తప్పని తిప్పలు



**చండూరు,11సెప్టెంబర్,ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువవైపులా ఉన్న చెట్లను తొలగించే పనులను గుత్తేదారు టెండర్ రూపంలో దక్కించుకున్నారు. గత ఆరు రోజులుగా చెట్ల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి.నరికిన చెట్ల కలపను గుత్తేదారు తొలగిస్తున్నప్పటికీ చెట్ల కొమ్మలు,పుల్లలు, రోడ్డుపక్కన దుకాణాల ముందు వేయడంతో దుకాణదారులతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వర్షం పడి రోడ్డు బురదగా మారగా, చెట్ల కొమ్మలు రోడ్డు పక్కన వేయడంతో వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.

**కమీషనర్, కాంట్రాక్టర్ మద్య సమన్వయ లోపం:**
చెట్ల కొమ్మలను తొలగించాలని దుకాణదారులు గుత్తేదారును కోరగా, మున్సిపల్ సిబ్బంది తొలగిస్తారని ,మాకు సంబందం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు.ఇదే విషయంపై మున్సిపల్ కమీషన్‌ను వివరణ కోరగా చెత్తను తొలగించాల్సిన బాధ్యత గుత్తేదారునిదేనని మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు,గుత్తేదారు సమస్వయంతో పనిచేసి చెట్ల కొమ్మలు తొలగించి దుకాణదారులతో పాటు ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**చెత్తను తొలగించాలి:** దుకాణదారుల విజ్ఞప్తి చెట్లను నరికి మిగిలిన కొమ్మలు,ఆకులు ఎక్కడికక్కడ షాపుల ముందు వేశారు. వివిద పనులుకు వచ్చే ప్రజలకు షాపులలోకి రావడానికి అడ్డంకిగా ఉన్నాయి.గుత్తేదారుకానీ, మున్సిపల్ సిబ్బందికాని వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

# భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎలిమినేటి కృష్ణారెడ్డి నియామకం

## నియామక పత్రాలను అందజేసిన ఎంపీ కోమటిరెడ్డి, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డిని నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి నియామక పత్రాలను ఎంపీ, పిసిసి స్టార్ట్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నూతన మండలాల అధ్యక్షులు వారి వారి మండలాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించిన డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి, సహకరించిన పిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్‌రెడ్డి, ఎంపీకి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రియతమ నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. నా యొక్క పదవిని బాధ్యతగా స్వీకరించి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తానని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని అన్నారు.

# బిసి నాయకుడు పిల్లుట్ల రఘు ప్రభావం ఏ పార్టీపై పడబోతుందో...?

- ఓజో ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందిస్తున్న రఘు
- కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నాకు అవకాశం కల్పిస్తుంది
- కాంగ్రెస్ నుండి టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం
- ప్రజలకు నేను చేస్తున్న సేవలు నన్ను తప్పకుండా గెలిస్తారు
- ఇప్పటి వరకు పాలించిన పాలకులపై ప్రజలు విరక్తి చెందారు


ఏఐసిసి ఛీఫ్ మల్లికార్జున్‌ను కలిసిన రఘు

**చింతలపాలెం/హుజూర్‌నగర్/ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** గత కొన్ని సంవత్సరాలుగా జెండాలను మోస్తూ పార్టీలకు బానిసలుగా మారిన ప్రజల భవిష్యత్‌ను మార్చడానికే రాజకీయ ఆరంగ్రేటం చేసానని ఓజో ఫౌండేషన్ ఛైర్మన్, బిసి యువ నాయకుడు పిల్లుట్ల రఘు పలు సమావేశాల్లో, సందర్భాలలో మాట్లాడారు. ఇతను హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం యాతవాకిళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి వ్యాపారవేత్తగా ఎదిగాడు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఓజో ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి గత కొంతకాలంగా నియోజకవర్గంలో సేవలు చేయడం ప్రారంభించాడు. ప్రతి గ్రామంలో ఆలయ నిర్మాణాలకు, మౌలిక వసతుల కల్పనకు, ఆడబిడ్డల పెండ్లిళ్లకు, ఎవరైనా చనిపోతే దశ దిన ఖర్మలకు విరాళాలు అందజేస్తూ సహాయం చేస్తున్నారు.చదువుకున్న నిరుద్యోగ యువత కొరకు ఉచిత కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో జరిగే కొన్ని ముఖ్యమైన జాతర్లకు విరాళాలు అందించడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తు ముందుకు సాగుతున్నారు.

**ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ...**
రాష్ట్రంలో ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం నియోజకవర్గంలో కార్యాలయాన్ని ప్రారంభించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఈ విధంగా మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలు నన్ను ఖచ్చితంగా ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని, ప్రతి గ్రామంలో మాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇన్ని సంవత్సరాలుగా పరిపాలించిన పాలకులతో ప్రజలు విసిగెత్తిపోయారని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీనుంచి టికెట్ నాకే దక్కుతుంది....**
కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిసిలకు మూడునుండి నాలుగు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు తాను దరఖాస్తు చేసుకున్నాడు. వందశాతం కాంగ్రెస్ పార్టీ తరపున
ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, లేని ఎడల స్వతంత్ర అభ్యర్ధిగా పోటీ చేసినా ప్రజలను తనను గెలిపించిఅసెంబ్లీకి పంపుతారనే నమ్మకం తనకు ఉందనిపలు సందర్భాలలో పేర్కొన్నారు. బిసి నాయకుడు రెడ్ల నాయకత్వాన్ని తట్టుకోగలడా..? నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున పరిపాలించారు. ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరిపాలిస్తున్నాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా అంటేనే రెడ్ల నాయకత్వం ఖిల్లా అని పేరు. ఈ క్రమంలో ఒక బిసినాయకుడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయ ఆరంగ్రేటం చేయడంతో రాష్ట్రంలోనే సేన్సేషనల్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ తరపున రఘుకు టికెట్ దక్కితే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రఘుకు సపోర్ట్ చేస్తాడా..? బిఆర్ఎస్ పార్టీకి తగిన పోటీ ఇస్తాడా .అనే ప్రశ్నలు నియోజకవర్గంలోని ప్రజల మనస్సులో మెదులుతున్నాయి. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే అతని ప్రభావం బిఆర్ఎస్ పార్టీపై పడబోతుందా.. కాంగ్రెస్ పార్టీపై పడబోతుందాఅనే సందేహాలు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి. అంతేగాకుండా ఈ రెండు పార్టీల నాయకులలోను, లీడర్లలోను కొంచెంభయం కూడా మొ దలైంది. ఏ పార్టీ ఓట్లు పిల్లుట్ల రఘుకు అనుకూలంగా పడతాయోనని ప్రస్తుతం ఆ పార్టీల క్యాడర్లలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాబోయే ఎన్నికలలో పిల్లుట్ల రఘు ప్రభావం ఏ పార్టీకి లాభదాయకంగా మారుతుందో.. ఏ పార్టీని నష్టం కలిగించేలా చేస్తుందో వేచిచూడాలి. నియోజకవర్గంలో కులాలవారీగా ఉన్న ఓటింగ్ పర్సంటేజి.... ఎస్సీలు 20శాతం, ఎస్టీలు 17 శాతం, యాదవులు 15 శాతం, గౌడ్స్ 11 శాతం, ముస్లింలు 9 శాతం, ముదిరాజులు 7 శాతం, రజక 3 శాతం, రెడ్లు 3 శాతం, పద్మశాలీలు 2 శాతం, ఇతరులు 13 శాతం ఉన్నారు.


పిల్లుట్ల రఘు (ఫైల్‌ఫొటో)


కాం గ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న దృశ్యం





వివిధ సేవా కార్య క్రమాలలో పాల్గొంటున్న రఘు

# రేషన్ దుకాణాలల్లో కేవైసీ అప్డేట్



## -చేసుకోకపోతే రేషన్ కట్

**భువనగిరి ప్రభాతవార్త :**తెల్ల రేషన్ కార్డ్ దారులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ఈ నేపథ్యంలో కేవైసీ అప్డేట్ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే రేషన్ షాపుల్లో ఈ పాస్ డివైస్లలో నిక్షిప్తం చేసిన సాఫ్ట్వేర్ ద్వారా ఈ ప్రక్రియ చేపట్టనున్నది. రేషన్ కార్డ్ కుటుంబ యజమానితో పాటు కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారుడు తమ పరిధిలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ పాస్ యంత్రం ద్వారా కేవైసీ అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే రేషన్ సరుకులు ప్రభుత్వం నిలిపివేయున్నది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం కొత్త రేషన్ కార్డుల జారీ కార్డులో కొత్త పేర్లు నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఈ ప్రక్రియను కేవలం రేషన్ షాపుల్లోనే చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ జిల్లా సంబంధిత శాఖ అధికారులకు, తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. కేవైసీ అప్డేట్ సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డుల పంపిణీపై ఎటువంటి దృష్టి కేంద్రీకరించని ప్రభుత్వం ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో రేషన్ కార్డులు జారీ చేసే ఎత్తుగడలకు కేవైసీ అప్డేట్ అని అంశాన్ని తీసుకువచ్చిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కేవైసీ అప్డేట్ ప్రక్రియను రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులంతా వెళ్లాల్సి ఉంది. లేనట్లయితే ఆ కుటుంబ సభ్యుల యూనిట్లను తొలగించి వారికి రేషన్ సరుకులను రద్దు చేయనున్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి: బిఎల్ఆర్

## -అర్డీఓ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా పలు సంఘాలు మద్దతు



*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మా రెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. స్థానిక అర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం చేపట్టిన అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో బిఎల్ఆర్ హాజరై మాట్లాడుతూ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. అనంతరం అయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని, అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె ఎన్ని రోజులు చేస్తారో అన్ని రోజుల వరకు మధ్యాహ్న ఉచిత భోజనం సౌకర్యం బత్తుల లక్ష్మారెడ్డి అధ్వర్యంలో వారికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, డిసిసి ప్రధానకార్యదర్శి నాగునాయక్, మస్తాన్, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

### సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు:

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో సోమవారం నిరవదిక సమ్మె ప్రారంభించారు. స్థానిక అర్డీఓ కార్యాలయం ఎదుట వందలాది మంది అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా చేశారు. వారి సమ్మెకు సిఐటియు, ఎఐటియూసి జెఎసి నాయకులు సంఘీభావం తెలిపారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందితో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటుందని అరోపించారు. కొత్త యాప్‌లు తీసుకొచ్చి మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రాంమూర్తి, దయానంద్, ఎఐటియూసి ప్రాంతీయకార్యదర్శి ఎండి సయీద్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బైరెడ్డి రాణి, కవిత, వజ్రమ్మ, వరలక్ష్మి, పార్వతి, నిర్మల, అరుణ, మల్లేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, అయాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి

## యూరియా కొరత లేకుండా చూడాలి డిఎస్ఓ వెంకటేశ్వర్లు



*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావులు సూచించారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం ఇండస్ట్రీయల్ ఏరియాలో ఉన్న మార్క్‌ఫైడ్ గోదామును వారు అకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత యూరియా రావాల్సి ఉంది? ఏ మేరకు యూరియా వచ్చింది, సొసైటీలకు, డీలర్లకు సరఫరా చేసిన వివరాలను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సాగు పనులు చురుకుగా సాగుతున్నాయని, రైతులకు అవసరమైన యూరియాను అందించాలన్నారు. సకాలంలో రైతులకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందించేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం చూడాలన్నారు. రైతులు ఇబ్బందులు పడితే చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. వారి వెంట సివిల్‌సప్లయ్ డిప్యూటి తహశీల్దార్ ఎస్‌కె జావెద్, అర్ఐ సురేందర్‌సింగ్‌లున్నారు.

## పోరాట యోధులకు ఘనంగా నివాళి:ఎంసిపిఐయూమట్టయ్య




*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రామాంజి జ్యోతి అధ్యక్షతన భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి విగ్రహం వద్ద వీర తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం వారోత్సవాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనపై వెట్టి చాకిరీ, దోపిడిలపై జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఊరుకో చరిత్ర ఉందని, నిజాం రాజును తరిమిన పోరు సాయుధ పోరాటమన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి, ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్‌రావుల సాయుధ పోరాటం సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్‌నాయక్, జ్యోతి, భరత్, గురవయ్య, మౌనిక, సుకన్య, చంద్రమ్మ, లాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో మాట్లాడుతున్న పోతరాజు జహంగీర్ ఉద్యోగుల నిరవధిక సమ్మెను సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ప్రారంభిస్తూ అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను టీచర్లకు పది లక్షలు హెల్పర్లకు ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్‌ను కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యాన్ని ఐదు లక్షలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, మండల నాయకులు గడ్డమీది నరసింహ, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పల్లెపాటి శ్యామల, పుట్ట సునీత, స్వరూప, రజిని, సరిత, స్వప్న, లావణ్య, భాగ్య, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.




## జ్యోతిష్య చక్రవర్తి అవార్డు అందుకున్న సత్యనారాయణ

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వాస్తు సిద్దాంతి మామిడి సత్యనారాయణకు జ్యోతిష్య చక్రవర్తి, జ్ఞానరత్న అవార్డులు వరించాయి. స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 8న అంధ్రప్రదేశ్‌లోని తిరుపతి పుణ్యక్షేత్రంలో ఇంటర్మేషనల్ అస్ట్రాలజీ ఫెడరేషన్ అధ్వర్యంలో దేశ వ్యాప్తంగా వాస్తు సేవలు అందించే వారిని గుర్తించారని, దానిలో భాగంగా ఎన్నో ఏళ్ల నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లో జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలలో సేవలందిస్తున్నందుకు గాను గుర్తించిన సంస్థ తనకు అవార్డులు అందజేశారని తెలిపారు. తన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ అస్ట్రాలజీ ఫెడరేషన్ ఫౌండేషన్ చైర్మన్ అనంతశర్మ, సభ్యులు హరిహరన్, శ్రీవిద్యలకు ప్రత్యేకంగా కృతజ్ఞలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గాదరి

*మోత్కూరు ప్రభాతవార్త:*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థిని వైయ ప్రవళిక గత రెండు ఏళ్ల క్రితం తండ్రిని కోల్పోయింది. తల్లి వసంత కూలీ పనులు చేస్తూ బీఎస్సీ నర్సింగ్ చదివిస్తుండగా తృతీయ సంవత్సరం ఫీజు కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దృష్టికి మర్రి అనిల్, నల్ల ప్రభాకర్, దబ్బిటి శైలజ తీసుకెళ్లడంతో స్పందించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రూ.20వేల నగదును పంపించారు. రెండవ బూత్ ఇంచార్జ్ మర్రి అనిల్, మాజీ నీటి సంఘం చైర్మన్, ముదిరాజ్ సంఘం మాజీ చైర్మన్ నల్ల ప్రభాకర్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు దెబ్బేటి శైలజ సోమవారం అంజదేశారు. ఈ కార్యక్రమంలో గుంటి దేవా, మరి ఆనందం, కట్ట ఇంద్ర జ్యోతి, కూచంపల్లి నరసయ్య చేతరాశి వెంకన్న, గుంటి రమేష్, మండల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియ ఖర్చులకు చేయూతను అందించిన పంజాల రామాంజనేయులు గౌడ్

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని అప్పారెడ్డిపల్లికి చెందిన సుక్క శోభ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ సౌజన్యంతో అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుక్క , ఎలిమినేటి నరేష్, బుర్ర నర్సింహ, సుంకిశాల పరమేష్, కసరబోయిన లింగయ్య యాదవ్, కొల్లూరి నర్సింహ, ఎలిమినేటి పెంటయ్య, పులుగోర్ల స్వామి, చుక్క సత్తయ్య, రఘు నరేష్, కొల్లూరి వినోద్, ముప్పిడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తుందని, అందులో భాగంగానే గ్రామాల్లో పల్లె దవాఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిందని జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన పల్లె దవాఖాన(ఆరోగ్య ఉపకేంద్రం) నిర్మాణానికి శంఖుస్థాపన చేసి మాట్లాడారు. ఆంధ్రా పాలకుల హయాంలో రాష్ట్రంలో కేవలం 9 మెడికల్ కళాశాలలే ఉండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 31 జిల్లాలకు గాను 29 మెడికల్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోయినా రాష్ట్ర నిధులతో నిర్మించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో పల్లె దవాఖానాల ఏర్పాటుకు పూనుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి పరంధాములు, డాక్టర్ స్రవంతి, హెచ్ఈవో చంద్రశేఖర్‌రాజు, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, వార్డు సభ్యులు నీలకంఠం జానకిరాములు, జినకల నాగార్జున, నాయకులు కట్ల నాగార్జున, మామిడి పరంధాములు, దంతలా వెంకన్న, చిట్టెపు నారాయణరెడ్డి, దంతలా చిన్నికృష్ణ, దంతాల సత్యనారాయణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)



ఈ నెల 17న హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 1948లో సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 5 వేల మంది ఆత్మబలిదానంతో నాటి హైద్రాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని, ఇవాళ ఈ తెలంగాణ ప్రాంతంలో ప్రతి ఒక్కరు మేము భారతీయులమని సగర్వంగా చెప్పుకునేందుకు నాటి సిపిఐ పార్టీ చేసిన త్యాగమే కారణమని ఆయన గుర్తు చేశారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకుని నేటి ప్రత్యేక తెలంగాణ సాధన వరకు జరిగిన అన్ని పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించిందని, విద్యార్థులకు సంబంధించి శాస్త్రీయ విద్యా విధానం కావాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వ్యవసాయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించి సాధించామని, రైతాంగం పండించే పంటకు గిట్టుబాటు ధర కావాలని నకిలీ విత్తనాల నుండి నకిలీ పురుగు మందుల బెడద నుండి రైతాంగాన్ని కాపాడాలని అనేక ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీదన్నారు. రైతాంగానికి అవుట్‌పుట్ సబ్సిడీ కొరకు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకమని, ఈ దేశంలో రూపొందించిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల వెనుకక సిపిఐ చేసిన పోరాటాల కృషి ఉందన్నారు.

## ధరలు తగ్గించకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించుతాం

ప్రభాతవార్త, సూర్యాపేట



ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్లు వేయకుండా పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలే కెసిఆర్, మోదీను గద్దె దించడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు - నిరుద్యోగాను వ్యతిరేకిస్తూ సీపీఎం కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరంత తగ్గించి ఎన్నికల సమయంలో ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోదీ ప్రభుత్వం ఉందని, దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఆరోపించారు. తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతి రోజూ మాటలతో కాలం గడుపుతుందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు రాష్ట్ర ప్రభుత్వం కూడా తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, మేకపోయిన సైదమ్మ, వీరబోయిన రవి, శేఖర్, వేల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, ఆవిరి అప్పయ్య, రణపంగ కృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, నాయకులు వల్లపుదాసు సాయికుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ప్రారంభం

ప్రభాతవార్త, సూర్యాపేట



అంగన్‌వాడీ టీచర్ల తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు. సూర్యాపేట ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండలాల నుండి 100 మంది అంగన్‌వాడీ టీచర్లు సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా అధికారి జ్యోతి పద్మకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాసరమ్మ మాట్లాడుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండలంలోని అ ంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణపంగి లలిత, వసంత, లక్ష్మీ, జానీబేగం, జయమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బోయిని నర్సింలు అనారోగ్యంతో మరణించడంతో వారి కటుంబ సభ్యులను పరామర్శించి, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి, రూ.10వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి మహిపాల్ రెడ్డి, బోరెడ్డి హనుమంత రెడ్డి, బోయిని నరసింహులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## గ్రంథాలయ పుస్తకాల పంపిణీ

మోతె, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త):



అస్థిత్వం ఎన్జీవో హైదరాబాద్, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మెట్టు అలివెలు, ఎంపీటీసీ పగడాల విద్యావతి గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. పుస్తకాలు విద్యార్థులతో పఠనాసక్తిని పెంపొందిస్తారని పేర్కొన్నారు. అస్థిత్వం ఎన్జీవో వారు గ్రంథాలతో పుస్తకాలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమలరెడ్డి, ఉపాధ్యాయురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త



మండల పరిధిలోని దాసాయిగూడెం గ్రామ సమీపంలో విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రూప్లాతండాకు చెందిన నాగరాజు(23) గత కొద్ది కాలం నుండి జూనియర్ లైన్‌మెన్ సత్యనారాయణ పరిధిలో విధులు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వలన నాగరాజు విద్యుద్ఘాతానికి గురై మరణించినట్లు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలం పెద్ద తండా గ్రామ సర్పంచ్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 105 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 30 మందినని రిపర్ రాయడం రిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో డాక్టర్లు మనీష్, వర్ష, వర్ష రెడ్డి, తేజ, మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి, సత్యనారాయణ, చేరాలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి



**భువనగిరి ప్రభాతవార్త:**
మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ అమలు చేయాలని, రాత్రి వేళలో పనిచేస్తూ పాము కాట్లకు, ప్రమాదాలకు గురౌతున్న కార్మికులకు టార్చ్ లైట్, హెల్మెట్ ఇవ్వాలని లేని యెడల సమ్మె చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి టౌన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించి, ఎస్ఈ ఆఫీస్ ముందు, మేఘా కంపెనీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు పాత పద్ధతిలో ప్రాజెక్టులో పనిచేసే జిఒ 107 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10 వేల లోపు మాత్రమే ఇస్తున్నారని, కానీ జీఒ నెం 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్‌కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళలో విధులు నిర్వహిస్తూ అనాజిపురం, బొమ్మలరామారంలలో పాము కాటుకు గురై చావు అంచుదాక వెళ్ళి వచ్చారని, ఈ పరిస్థితులలో ప్రతి ఒక్కరికి టార్చ్ లైట్, హెల్మెట్ ఇవ్వాలని, ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలని, 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల సమ్మెకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మల్లేశం, ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజ్, నాయకులు, రమేష్, సంపత్‌కుమార్, మహేష్, యాదగిరి, కర్తకార్, అశోక్, ప్రదీప్, మహేందర్, రవి, సత్యనారాయణ, ప్రశాంత్, ఎస్.జంగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై విద్యార్ధులకు అవగాహన



**భువనగిరి ప్రభాతవార్త:**
భువనగిరి పట్టణంలోని ట్రైమ్స్ కళాశాలలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ శేక్ హమీద్ పాశ అధ్యక్షతన విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ ఛైర్మన్ దిడ్డి బాలాజీ, సిపిఆర్ ట్రైనర్ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ.. సిపిఆర్‌పై యువకులకు, విద్యార్థులకు అవగాహన ఉండాలని అందులో భాగంగానే రెడ్ క్రాస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కళాశాలలో సిపిఆర్ అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి మనిషికి సిపిఆర్‌పై పూర్తి అవగాహన ఉండాలని వారు సూచించారు. 30 ఏళ్ల కిందట మనిషి జీవన విధానం ఒకలా ఉంటే ప్రస్తుతం మరోలా ఉందని అన్నారు. మనిషి జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఒకప్పుడు గుండె సంబంధిత వ్యాధులు కేవలం వృద్ధులకు, ఊబకాయం ఉన్నవారికి మాత్రమే వ్యాధులు వస్తాయని, అనుకునే వారు, కానీ కోవిడ్ వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు అందరూ ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. నివాస ప్రాంతాల్లో, కళాశాలలో ఉండే ప్రజలకు, విద్యార్థులకు సిపిఆర్ పట్ల అవగాహన ఉండాలని, దీనివల్ల ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలిగినట్లు అనిపిస్తే మన కుటుంబ సభ్యులను కానీ ఇతర వారిని కూడా సిపిఆర్ ఇవ్వల్ల రక్షింపబడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోను, ఉపాధ్యాయులు గోవింద్, రఫీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారులు సంఘ నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన



**మోత్కూరు ప్రభాతవార్త:**
మోత్కూరు మండల పాలడుగు గ్రామంలో గత ఆరు సంవత్సరాల క్రితం కొద్ది మంది రైతులతో ఏర్పాటు చేసుకున్న సంఘం క్రమేణా 530 రైతు సభ్యులతో సోమవారం ముందుకెళ్తున్నది. గత రెండు సంవత్సరాల నుండి నా బార్డు వారి సహకారంతో అద్దె భవనంలో ఎరువులు, ఫెర్టిలైజర్ షాప్‌ను నడిపించుట జరుగుతుంది. ఈ కార్యక్రమాలను, రైతులకు ఉన్న పట్టుదలను గమనించిన మదర్ థెరిసా స్వచ్ఛంద సంస్థ పెద్దలు రైతుల ఆర్థిక ఎదుగుదలకు వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ముందుకు వచ్చి హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గత సంవత్సరం రోడ్ యంత్రం అందజేయడం జరిగింది. ఇదే సమయంలో మా సంఘానికి స్వంత భవనం సమకూర్చాలని సంఘ పెద్దలు అభ్యర్థించగా హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం దాదాపు రూ.2200000(ఇరవై రెండు లక్షలు) శంఖుస్థాపన ఎంటీఆర్‌డీఎస్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ పి.జూలియస్ చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మదర్ థెరిస్సా సంస్థ పెద్దలు జోసెఫ్, రాజు, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, సంఘ అధ్యక్షులు వల్లపు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి, నర్సిహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, రైతులు ముకక్కముల మచ్చగిరి, భూపాల్ రెడ్డి, యాస మాధవి, పబ్బు హన్మయ్య, కొనన ఉప్పలయ్య, బొడిగే వీరయ్య, అంతటి వెంకటయ్య, బొడిగే మచ్చగిరి, కొంపెల్లి అంజయ్య, ముక్కర్ల మహేష్, సింగిరెడ్డి వెంకన్న, రమేష్, చంద్రయ్య, సీతఈ నర్సిహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల ప్రగతి

**మోత్కూరు ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల సంపూర్ణ వికాసం చెందుతుందని విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వ పాఠశాలలే వేదికలను సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పాటిమట్ల పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ముక్కంల లింగమల్లు అధ్యక్షతన మాట్లాడుతూ.. పాఠశాలలో పనిచేసి రిటైర్ అయిన ఉపాధ్యాయులను మళ్లీ పాఠశాలకు పిలిచి సన్మానించడం వినూత్న కార్యక్రమం అని, ఇలాంటి కార్యక్రమం చేపట్టిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తన ఉన్నతికి, తాను పాటల రచయితగా ఎదగడానికి ప్రభుత్వ పాఠశాలే కారణమని విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో పాటిమట్ల ఉపాధ్యాయులు ముందుంటారని అభినందనలు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, శాంతి కుమార్,వల్లభాయ్, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జి.రాజిరెడ్డి, అండెం వెంకటరెడ్డి, నరసింహాచారి, కొల్లోజు నరసింహచారి, మిరియాల కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు బి.వీరాచారి, వి.నరేష్, టి.ఉప్పలయ్య, కే.కృష్ణవేణి, కె.రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు చదివిన స్కూల్ విద్యార్థులకు చేయూత



**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని సుంకిశాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో 7వ తరగతి చదివిన బ్యాచ్ యువకులు తను చదివిన పాఠశాలకు ఏదో ఒకటి చేయాలన్న తపనతో సోమవారం విద్యార్థులకు షూస్, సాక్షులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మున గపాటి వరమ్మ, యర్ర వెంక టనర్సింహ్మారెడ్డి, వెన్న మాధ వి, జ్యోతి పూర్వ విద్యార్థులు తదిత౯రులు పాల్గొన్నారు.




# శ్రాస్తోక్తంగా అయ్యప్పస్వాముల సన్నిధాన గృహ నిర్మాణానికి గడప పూజ

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని అయ్యప్ప సేవా సమితి మల్లాపురం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సన్నిధాన గృహ నిర్మాణానికి గడప పూజ కార్యక్రమం మల్లాపురం పురోహితులు రామ్మూర్తి శర్మ గురు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి ఇండ్ల మురళి అధ్యక్షతన జరిగింది. రంగా లక్ష్మీ కృష్ణమూర్తి గురుస్వామి, ఎర్ర సుజాత ఐలయ్య గురుస్వామి, ఇండ్ల విజయ ప్రసాద్, గడప పూజ నిర్వహించారు. మల్లాపురం సేవ సమితి ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి మంత్రి బిక్షపతి కోశాధికారి శిఖ అరవింద్, ముఖ్య కార్యవర్గ సభ్యులు కర్రె చంద్రశేఖర్, కర్రే అనిల్, శిఖ రమేష్, భువండ్ల మధు, కడెం శ్రీధర్, కర్రె మల్లేష్, పిట్టల జహంగీర్, భావండ్ల ఆంజనేయులు, భవండల జయంత్, మంగ మహేందర్, కర్రె మధు, శిఖ నవీన్, జట్ట మహేష్, కర్రె లింగస్వామి, శిఖ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల కార్యనిర్వహక అధ్యక్షులుగా చాడ భాస్కర్‌రెడ్డి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా చాడ భాస్కర్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా చాడ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కార్యకర్తలకు అండగా ఉంటూ అతి త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలకు, పార్లమెంటు ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు నా వంతు కృషి చేస్తానని, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు హామీ ఇస్తున్నానని, నాకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ్‌రెడ్డికి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, జిల్లా నాయకులు ధనవత్ భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనవత్ మోహన్ బాబు, మండల బీసీ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంలో వివాహానికి బీర్లఐలయ్య ఆర్థిక సాయం

**రాజాపేట(ప్రభాతవార్త:**
రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో జెల్ల రమేష్ గౌడ్ కుమార్తె వివాహానికి నిరుపేద కుటుంబ కావడంతో ఆ కుటుంబానికి సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ గ్రామ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ గ్రామ అధ్యక్షులు భాను గోపాల్ పాండు అంబా బాయ్ యాదవ్ రెడ్డి సౌజన్య గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల స్థూప నిర్మాణం కోసం మట్టి సేకరణ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)

ఆజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రధానమం త్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం నేరేడుచర్ల మండలంలో అతి పురాతనమైన సోమప్ప దేవాలయ ఆవరణ నుండి, ఆర్మీ జవాన్ల ఇంటి నుండి, పాఠశాలల నుండి అమృత కలశంలోకి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు ప్రార్ధనబోయిన విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నేల మట్టిలో పుట్టిన వీరులకు వందన సమర్పణ భావంతో దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకునే విధంగా దేశ రాజధాని ఢిల్లీలో స్థూపం నిర్మాణానికై పార్టీలకతీతంగా దేశభక్తులందరు కూడా ప్రతి గ్రామం నుంచి ఈ నేల మట్టి సేకరణ జరుగుతుందని, నేను పుట్టిన ఈ నేలకు నన్ను కన్న నాదేశం మన మట్టికి నమస్సుమాంజలులు తెలియజేస్తూ మన వీరులకు వందనాలు అనే నినాదంతో ముందుకు సాగాలని వారన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నయకులు బైరెడ్డి



బక్కిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, అంబటి లెనిన్, కోశాధికారి గొడ్డేటి పవన్, ఓబిసి మోర్చా అధ్యక్షులు చింతల చెరువు సతీష్, దళిత మోర్చ అధ్యక్షులు ఉప్పెళ్లి ప్రవీణ్, నిమ్మనగోటి నరేష్, పెండెం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటి పిచ్చయ్యకు జయప్రకాశ్‌రెడ్డి స్మారక అలెగ్జాండర్ అవార్డు

మఠంపల్లి సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)

మండలకేంద్రానికి చెందిన కళాకారుడు గుంటి పిచ్చయ్య కళాకారులకు అందిస్తున్న విశిష్ట సేవలను, ఆయన నటనను గుర్తించి సోమవారం యామిని స్టూడియో ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా ప్రముఖ సినీనటుడు జయప్రకాశ్‌రెడ్డి స్మారక అలెగ్జాండర్ అవార్డు అందజేసినట్లు గుంటి పిచ్చయ్య విలేకరులతో మాట్లాడుతూ యామిని స్టూడియోస్ అధినేత యామిని గుంటి పిచ్చయ్య చిన్న నాటినుండే కళల పట్ల ఆకర్షితులై ఎన్నో పౌరాణిక, సాంఘిక నాటకాలలో నటించి ఎన్నో అవార్డులు తీసుకున్నారని, కళల పట్ల, కళాకారుల పట్ల ఆయన చేస్తున్న విశిష్ట సేవలను



గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు ఆమె తెలిపిందన్నారు. ఈ అవార్డును తెలంగాణ శాసనమండలి ఉప సభాపతి బండ ప్రకాశ్, డాక్టర్ ఎస్.వేణుగోపాలాచారి అవార్డును అందజేసి ఆ యనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండర్ బొగ్గారపు బ్రహ్మానందం, బత్తుల శరత్‌బాబు, శ్రీరాజన్ పాల్గొన్నారు.




## నేరేడుచర్లలో కుక్కల స్వైర విహారం, 15 మందికి గాయాలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో సోమవారం కుక్కలు స్వైర విహారం చేసి 15 మందిని గాయపరిచాయి. గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీపరిధిలో కుక్కలు, కోతులు స్వైరవిహారం చేస్తున్నప్పటికీ మున్సిపాల్టీ పాల కవర్గం, అధికారులు పట్టించు కోకపోవడంతో పిచ్చి కుక్కలు 15 మందిని గాయపరవడంతో ఆస్పత్రి పాలయ్యారు. వీధుల వెంట విచ్చలవిడిగా సంచరిస్తున్న విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోక పోవడంతో వీధుల్లో తిరగలేకపోతున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వివిధ పనుల నిమిత్తం ఎక్కడికి వెళ్లాలన్నా కుక్కలతో భయాందోళనలకు గురవుతున్నారు. కుక్క కాటుకుగురై 15 మంది ఆస ్పత్రికి వచ్చారని, చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఆస్పత్రికి తరలించగా మిగిలిన వారిని స్థానిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స అందించామని వైద్యాధికారి నాగిని తెలిపారు.

# శ్రీరామ, శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగిన రాజాపేట

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి శతకోటి హరేరామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరు రాజు, మాడిశెట్టి సత్యనారాయణ, బీర్రు సుదర్శన్, ఉట్కూరి శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, బెజుగం శ్రీనివాసులు, వల్లాల స్వామి, వసంత, పబ్బోజు రాధమ్మ, ఉప్పల స్వప్న, బీర్రు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, ఊట్కూరు శ్రీనివాసులు గౌడ్, ఉప్పల మనీష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల



వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రతిష్ఠమూర్తులకు పూల మాలల అలంకరణ దాత మంచాల భద్రయ్య దంపతులు, కుటుంబ సభ్యులు అందజేయగా భజన మండలి తరపున దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. 50 మందికి పైగా భక్తులు భజనలో పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్ట్

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త)



ఆశ వర్కర్లకు స్థిర వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు వెళుతుండగా సోమవారం నేరేడుచర్ల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆశవర్కర్ల మండల అధ్యక్షురాలు తులసి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పలు లక్ష్యాలను పూర్తి చేయాలని షరతులు విధిస్తూ ప్రస్తుతం నెలకు రూ.9 వేలు కూడా వేతనం ఇవ్వడంలేదని, ఎలాంటి టార్గెట్లు లేకుండా రూ.21వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము వేతనం కోసం ధర్నాకు వెళ్లకుండా ఇంటి వద్దకు వచ్చి పోలీసులు అరెస్ట్ చేశారని విచారం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఆశ వర్కర్లు వై.మంజుల, కె.రాజ్యం, ఎం.యశోద, ఈ.సునీత, జి.రజిత, వి.గురవమ్మ, కె.విజయ నిర్మల తదితరులున్నారు.

# రాజాపేటలో సాయుధ పోరాటాల ఉత్సవాల కార్యక్రమాలు

రాజాపేట(ప్రభాతవార్త):

తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం పోరాట ఉత్సవాలలో భాగంగా సోమవారం రాజాపేట మండలంలోని బేగంపేట, రేణిగుంట, కుర్రారం, బొందుగుల, రఘునాథపురం గ్రామాలలో ఈ ప్రాంతం తెలంగాణ రైతాంగం సాయుధపోరాటంలో పాలుపంచుకున్న ప్రాంతం ఇదని 1947లో దేశానికి స్వాతంత్ర వస్తే మన తెలంగాణ నైజాం నుండి సెప్టెంబర్ 17వ తారీఖున పోరాటానికి పిలుపునిచ్చిన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి పిలుపు ద్వారా గ్రామాలలో వెట్టిచాకిరి విముక్తి కావాలని దున్నేవానికే భూమి కావాలని అయ్యిని బాంచన్ వవ్వన్న



పోవాలని ఆరుట్ల రామచంద్రారెడ్డి బేగంపేట జిట్ట రామచంద్రారెడ్డి బద్దం నర్సిరెడ్డి మూల బాలయ్య చిగుర్ల మల్లయ్య బలిజ వీరయ్య వీరంతా ఈ ప్రాంతంలో పర్యటి చెన్నారెడ్డి వీరి నాయకత్వంలో ఉద్యమం చేసి పోరాటం చేసి తెలంగాణ విముక్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 3000 గ్రామాలను దూరం నుంచి నిజాం ప్రభుత్వము నుండి విముక్తిచేసి 10 లక్షల ఎకరాల భూమి పంపకం చేయడం జరిగిందని, ఇటువంటి మహోత్తరమైన పోరాటం చేసిన ఘనత వీరికి దక్కిందన్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం వారోత్సవాలు జరపడం ఆనవాతీ ఆనాడు పోరాటంలో పాల్గొన్నటువంటి నాయకులు అందరికీ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ గ్రామాలలో వారోత్సవాలు జెండాలు ఎగురవేసుకొని రాబోయే తరానికి రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను తెలియపరచడం మన బాధ్యతగా రాజాపేట మండలం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెంకటయ్య రామస్వామి, మూల అరుణాదు, మూల రాములు, బొద్దుల ఆదినారాయణ, బొద్దుల చక్రపాణి రత్న నరసింహులు మూల పోచయ్య పాల్గొన్నారు.

## రాజాపేటలో ప్రారంభమైన అంగన్వాడీల సమ్మె

### వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజాపేట(ప్రభాతవార్త):



అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె సోమవారం మొదటి రోజున మండలంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కలిసి మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ దగ్గర పాల్గొన్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న ఆధ్వర్యంలో అంగన్వాడీలకు కల్పించవలసినటువవంటి డిమాండ్ల గురించి ముఖ్యంగా అంగన్వాడీ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు రూ.10లక్షలు ఆయాకు రూ.5లక్షలు ఇవ్వాలని న్యాయమైన డిమాండ్స్ మరికొన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి వారు దీక్షలో పాల్గొన్నారు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సమ్మెలో పాల్గొన్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. మండల ఆఫీసు మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్ ఆయాలు అందరు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలకు ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి 11 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించనున్న పల్లె దవాఖానాకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామీణ వైద్యం కుంటుపడిందని అన్నారు. ప్రతి చిన్న ఆరోగ్య సమస్యలకు పట్టణాలకు వెళ్లే దుస్థితిని తీసుకొచ్చారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ గ్రామీణ వైద్యంపై దృష్టి సారించారన్నారు. మారుమూల పల్లెల్లో సైతం ఆరోగ్య కేంద్రాలను ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు



బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, దాసు, ప్రవీణ్, సాగర్, పరుశరాములు, నవీన్, సిపిఎం నాయకులు సుదర్శన్, వివిధ వార్డుల, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**తుంగతుర్తి 11 ప్రభాతవార్త**

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కొండగడుపుల శ్రీను మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలో పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈనెల 18 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్దత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సామాజిక న్యాయమని చెప్పి అనేకమార్లు మాట్లాడిన ప్రతిపక్షాలు మౌనం వహించడం మాదిగ ఉప కులాలకు ద్రోహం చేసినట్టేనని ఇప్పటికైనా ప్రత్యేక పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టబద్దత కల్పించే విధంగా




ప్రతిపక్షాలు మద్దతు తెలపాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తోందన్నారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోతరాజు భానుప్రకాష్, మహేష్, నిఖిల్, గోపాలకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**నూతనకల్ 11 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో సుమారు 70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్, తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి సుమారు 250 మంది విద్యార్థులకు 1.5 లక్షల వ్యయంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి గృహలక్ష్మి, మన ఊరు మన బడి ఆసరా పింఛన్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత దేశంలో సిఎం కెసిఆర్‌కే దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటీ రోడ్లు, సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్



కనకటి వెంకన్న, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్ నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసిలు రమా మల్లారెడ్డి, సజ్జన్ నాయక్, నరేష్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఇందిరా, మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సాయిల్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సైదిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సైదులు, పరమేష్, వెంకట్‌రెడ్డి, లింగయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె

**ఆలేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



అంగన్వాడి ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మెను ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరవదిక సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇగ్బల్ సంఘీభావం సోమవారం రోజున తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు నెలకు 26 వేల జీతం ఇవ్వాలని అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా గ్రాడ్యూటి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్, అంగన్వాడి సెక్టార్ అద్యక్షురాలు గంగుల రమలక్ష్మి పద్మావతి, బైరి మంజుల పర్వీన్ సుల్తానా సరి, అనురాధతో పాటుగా వివిధ సెక్టార్లలోని టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే

**తుంగతుర్తి 11 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని రైతులందరికి రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కు తుందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ ద్వారా రైతుల రుణమాఫీ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. మొత్తం 517 మంది రైతులకు గాను కోటి 68 లక్షల



రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. మిగతా 252 మంది రైతులకు త్వరలోనే రుణమాఫీ పత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు నూతన రుణాలు త్వరలో అందజేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డైరెక్టర్ యాదగిరి, రవిందర్‌రెడ్డి, పి.యాదగిరి, సిఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

**తుంగతుర్తి 11 ప్రభాతవార్త**



నిరుపేదల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అది పేదల పాటిట వరమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం బండరామారంలో గ్రామానికి చెందిన రుద్ర కౌసల్యకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.36 వేలు, సూర్య తండాకు చెందిన లకావత్ శాంతికి రూ.22 వేల చెక్కులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకు నాయక్, ఉప్పలయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన

**ఆలేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక గ్రామంలో క్షేత్ర సందర్శనలో భాగంగా రైతుల పొలాలను మండల వ్యవసయాధికారి పద్మజ సోమవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేస్తూ



వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలాలకు ఎరువులు ఇప్పుడు వేయకుండా వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని లేదంటే ఆ వరదలో వేసిన ఎరువులు కొట్టుకొని పోయి వృదా అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏఈఓ శివకుమార్, రైతులు యాదగిరి, సత్తయ్య, శంకర్, శ్రీశైలం, సత్యనారాయణ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంతికుమార్‌కి వినతిపత్రం అందజేత

**ఆలేరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



ఆలేరు రెవెన్యూ డిజిటల్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ కుడుదల నగేష్ సోమవారం రోజున స్తానిక సెక్రటేరియన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతి కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం కేంద్రం జాతీయ రహదారులు రైల్వే స్టేషన్, దేశం ప్రసిద్దిగాంచిన కొలనుపాకలో జైన మందిర దేవాలయం వైష్ణవ దేవాలయం, యాదగిరిగుట్ట లక్ష్మి నరసింహాస్వామి దేవాలయం చుట్టు ఉన్న రాజపేట గుండాల మోటకొండూర్ ఆత్మకూర్, యాదగిరిగుట్ట కలిగిన ఆలేరు కేంద్రాన్ని ప్రజల చిరకాల కోరిక అయినా ఆలేరు రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రకటనపై గత నాలుగు సంవత్సరాల నుండి ఆలేరు అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తూ కార్యక్రమాలు చేయగా, ఆలేరు ఎమ్మెల్యే రెవెన్యూ డివిజన్ అవుతుందని చీఫ్ సెక్రటరీ ప్రాసెసింగ్ చేస్తున్నారని విలేకరుల సమావేశంలో ప్రకటించారని, అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రకటన రాలేదని, ఇప్పుడైనా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారని చెప్పారు

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**....ఏఐటియుసి**

*చండూరురూరల్,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఏఐటియుసి మాజి జిల్లా అధ్యక్షుడు నలపరాజు సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం చండూరు గట్టుప్పల్ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు సమ్మె శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ 48 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఐసిడిఎస్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 70వేల మంది పనిచేస్తున్నారని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26వేలు, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర సౌకర్యాలు కల్పించాలని అనేక సందర్భాలలో ప్రభుత్వం కార్మిక సంఘాలకు ఇచ్చిన హామిలు విస్మరించారని అన్నారు. చట్టబద్దంగా సమ్మె నోటీసులు ఇచ్చి, 15రోజుల తరువాత సమ్మె చేస్తుంటే బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బెదిరింపులు మానుకుని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. గత 7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి ,అద్దె, టిఏ,డిఏ ఇంక్రిమెంట్లు అలవెన్సులు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనపు పనిభారాలు రద్దు చేయాలని, విధినిర్వణలో మరణించిన అంగన్వాడీ ఉద్యోగుల కుటుంబానికి విద్యార్హతనుబట్టి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ, సిఐటియుసి సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేష్,ఏఐటియుసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, బొడ్డు వెంకన్న, చండూరు,గట్టుపల్ మండల అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జగదీశ్వరి, కేదారి, సునీత, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

*నిడమనూరు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్బంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో తిరుగుతూ ప్రజల మధ్యనే ఉన్న 73 సంవత్సరాల వృద్దుడు చంద్రబాబునాయుడు అని, అర్ధరాత్రి నిద్ర లేపి రెండు రోజుల పాటు విచారణ పేరిట వేధించి జైలుకు పంపడం జగన్ ప్రభుత్వ నియంత ధోరణిని తెలియజేస్తుందని విమర్శించారు. తక్షణమే చంద్రబాబునాయుడు మీద పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షులు పాత్రబోయిన సైదయ్య, తెలుగు యువత రాష్ట్ర కకార్యదర్శి కంచర్ల వెంకన్న, హాలియా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వేముల రామస్వామి, బుజ్జ రవి, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు ఉన్నం పెద్ద నారాయణ, కట్టా నర్సింహారావు, రావిళ్ల భాస్కర్, మేక సత్తిబాబు, తూంపాటి నాగబాబు, కెవిఆర్ చౌదరి, ఎడ్లపల్లి అచ్యుతరామయ్య, ఆంజనేయులు, ములకల జమాల్, నామాల శ్రీనివాస్, నామాల చౌదరి, నామాల నరసింహమూర్తి, జంపాల అప్పయ్య, నల్లమోతు చంద్రం, దుప్పలపూడి శివప్రసాద్, గల్ల శేఖర్, భాస్కర్, పలుగూరి సైదులు, మేడికొండ రవికుమార్, కరుటూరు శంకర్, మల్లెని సుబ్బారావు, తమ్మిన భాస్కర్, నెక్కంటి రాము, కొంపల్లి సైదయ్య, గుడితి సుబ్బారావు, కుంటిగొర్ల శ్రీనివాస్, దొడ్డ ప్రసాద్, పోలగోని లక్ష్మయ్య, సుంకరవల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.






## ఓబిసి మున్సిపల్ కమిటి ఎన్నిక

*చండూరు,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



ఓబిసి చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడగా గుంటి మధు,బొమ్మకంటి మల్లేష్, జనరల్ సెక్రటరీగా ఇడికూడ నరేందర్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర జెల్ల నాగేందర్, వేంపాటి సంతోష్, కార్యవర్గ సభ్యులుగా సంగేపు మల్లేష్, కట్ట వెంకటేశం,కట్ట అశోక్,కొన్యాల వెంకటాచారి,కొన్యాల పరమేష్, తదితరులను నియమించినట్లు కమిటి అధ్యక్షులు గండూరి నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబిసి జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్ ఆదేశానుసారం నూతన కమిటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ చేరికల కమిటి కన్వీనర్‌గా శాంతి కుమార్

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ చేరికల కమిటి కన్వీనర్‌గా మండలంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శాంతి కుమార్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని, అధ్యక్షుడు రమేశ్, నిమోజకవర్గ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి తీసుకువస్తామని అన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి బోనాల ఉత ్సవాలు స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. సర్పంచ్ స్వయంగా డప్పులు వాయించి అందరికీ ఉత్సాహం కల్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కుల పెద్ద కుర్మ చీర యాదయ్య, ఛలోజి దేవరి లచ్చయ్య, కుల పెద్దలు, బంధువులు, గ్రామ మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాంపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాస్తారోకో

*నాంపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త*



నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిజెవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్బంగా బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానుక వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. గిరిజన గ్రామాలకు సంబంధించి బడుగు బలహీనవర్గాలకు సంబంధించిన నిరుపేద విద్యార్థులు ఉన్నటువంటి మండలంలో ఇలాంటి సందర్భాల్లో ఉన్నత చదువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులు ఎదురై చదువులకు దూరం అవుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రానున్న రోజుల్లో బిజెవైఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణతో ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, వల్లపు కోటేష్, కోశాధికారి చింతల శేఖర్, కార్యవర్గ సభ్యులు జక్కల శివ, నాంపల్లి శివ, ముదిగొండ సైదులు, కలగొని గణేష్, పంగ శేఖర్, పెందోట శ్రీకాంత్, ముక్కముల మహేష్.మొండికార్ సంతోష్, అంజలి, కృప తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**... ...రేణికుంట్ల రాజశేఖర్**

*దేవరకొండ,11సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



బాలికల విద్యతోనే అక్షరాస్యత సాధ్యమన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కస్తూరిబా బాలికల విద్యాలయాలు సత్ఫలితాలు అందిస్తున్నప్పటికీ అందులో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ ప్రభుత్వం శ్రమదోపిడికీ గురి చేస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం దేవరకొండ మండల అధ్యక్షుడు రేణికుంట్ల రాజశేఖర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం మండలంలోని కొండభీమనపల్లి పరిధిలోని పెంచికల్ పహాడ్‌లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మండల సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. కెజిబివి ఉపాధ్యాయ ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయడంతోపాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు వారాంతపు సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, నగదు రహిత వైద్యం అందించాలని ,కెజిబివిలో ప్రత్యేకంగా వార్డెన్ పోస్టులు నియమించాలని రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ మండల నాయకులు, కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను అరికట్టాలి : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

## కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశము



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశము జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కమిటికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్,కో చైర్మన్‌గా ఎస్.పి.నల్లగొండ, కమిటి మెంబర్స్‌గా జిల్లా రవాణా అధికారి, టిఎస్‌ఆర్‌టిసి,రీజినల్ మేనేజర్ నల్లగొండ ఉన్నారు. ఇట్టి సమావేశములో టిఎస్‌ఆర్‌టిసి, రీజినల్ మేనేజర్ నల్లగొండ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పోలీస్ శాఖా, రవాణా శాఖా అధికారులకు బస్టాండ్ పరధిలో రెండు కిలోమీటర్ల వరకు ఎటువంటి ప్రైవేట్ వాహనాలను నిలపకుండా స్వంత వాహనములల్లో, ఎల్లో ప్లేట్ వాహనములలో అక్రమ రవాణా అరికట్టాలని కాంట్రాక్టు క్యారేజ్ వాహనాలను స్టేజి క్యారేజ్‌గా నడపకుండా చూడాలని ఆదేశించారు. ఆర్‌టిసికి చేయూతనివ్వాలని పోలీస్‌శాఖ, రవాణాశాఖ అధికారులును ఆదేశించారు. ఇట్టి అక్రమరవాణా నకిరేకల్ బస్టాండ్, కొండమల్లేపల్లి బస్టాండ్ (దేవరకొండ) మిర్యాలగూడ బస్టాండ్, నార్కట్‌పల్లి మరియు నల్లగొండ బస్టాండ్‌ల నుండి అధికంగా జరుగుతున్నాయని ఆయా శాఖల అధికారులు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా పైన తెలిపిన నాలుగు డిపో గ్యారేజ్ పరిధిలో సీజ్ చేయబడి ఉన్న 105 వాహనములకు వేలం వేయవలసిందిగా రవాణా అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్.శ్రీదేవి రీజినల్ మేనేజర్ టిఎస్‌ఆర్‌టిసినల్లగొండ, పోలీస్ శాఖ నుండి బి.సైదా డిఎస్పి నల్లగొండ, ఎం సురేష్‌రెడ్డి రవాణాశాఖ అధికారి నల్లగొండ, ఎస్.మాధవి, వి.శివశంకర్ డిప్యూటిరీజినల్ మేనేజర్‌ల మరియు నల్లగొండ జిల్లాకు చెందిన వివిధ డిపోల మేనేజర్‌లు పాల్గొన్నారు.

# మంత్రి జగదీష్ రెడ్డి సమయస్ఫూర్తి

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హైకోర్టు న్యాయమూర్తి సుజాతను తన కాన్వాయ్‌లో హైదరాబాద్‌కు తరలింపు



**సూర్యాపేట, ప్రభాతవార్త :** చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి వద్ద రోడ్డు ప్రమాదం అదుపుతప్పి పల్టీ కొట్టిన హైకోర్టు న్యాయమూర్తి సుజాత ప్రయాణిస్తున్న వాహనం న్యాయమూర్తి సుజాతకు తీవ్ర గాయాలు విషయం తెలుసుకుని హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి వెళ్ళిన మంత్రి జగదీష్ రెడ్డిమెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలింపు హైవే పొడవునా పోలీసులను అలెర్ట్ చేసిన మంత్రి తన కాన్వాయ్ మధ్యలో అంబులెన్స్ ద్వారా న్యాయమూర్తి సుజాతను హైదరాబాద్ కు తరలింపు సూర్యాపేట సూర్యాపేట శాసన సభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమయస్ఫూర్తి న్యాయ మూర్తి ప్రాణాలను నిలబెట్టింది. సూర్యాపేట నియోజకవర్గం చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి రాత్రి 10 గంటల సమయం లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి సుజాత ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది.. ప్రమాదంలో న్యాయ మూర్తి సుజాత తీవ్రంగా గాయపడింది. దీంతో పోలీసులు ప్రధమ చికిత్స కోసం సుజాత గారిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు. ఆ సమయం లో తిరుమలగిరి లో ఓ శుభకార్యానికి హాజరైన మంత్రి జగదీష్ రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి చేరుకుని సుజాత ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. మెరుగైన చికిత్స అవసరం ఉందని వైద్యులు చెప్పడంతో , వెంటనే మూడు జిల్లా ల ఎస్పీల ని అలెర్ట్ చేసి, సూర్యాపేట నుండి హైదరాబాద్ వరకు జాతీయ రహదారి పై ఉన్న పోలీసు స్టేషన్ సిబ్బంది ని ట్రాఫిక్ క్లియరెన్స్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఓ వైపు జోరు న వర్షం కురుస్తుండటం తో ఇబ్బందులు తలెత్తకుండా సుజాత గారిని తరలించే అంబులెన్స్ ను తన కాన్వాయ్ మధ్య లో ఉంచి రక్షణ గా హైదరాబాద్ కు తరలించారు. మంత్రి గారి సమయస్ఫూర్తి తో కేవలం గంట పదిహేను నిమిషాలలో సుజాత గారిని హైదరాబాద్ తరలించారు.. ప్రస్తుతం న్యాయ మూర్తి సుజాత గారికి ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సకాలం లో సుజాత ను హైదరాబాద్ తరలించడం మంచి పరిణామం అని వైద్యులు తెలిపారు. న్యాయవాది గా న్యాయమూర్తి ని సకాలం లో సుజాత ను హైదరబాద్ కు తరలించిన మంత్రి జగదీష్ రెడ్డి గారి సమయస్ఫూర్తి ని న్యాయవాదులు, ప్రజలు కొనియాడుతున్నారు.



# పోలీస్ గ్రీవెన్స్ డే

## గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

## చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## ఆరు రూట్లు ఏర్పాటు ,కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెల 15న జిల్లాలో నిర్వహించే టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ - 1 ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 31 కేంద్రాలు ఏర్పాటు చేయగా సూర్యాపేటలో 30, కోదాడలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సూర్యాపేటలో 7200 మంది, కోదాడలో 197 మంది ధరఖాస్తు మొత్తంగా 7397 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే పేపర్ - 2 పరీక్షకు సూర్యాపేటలో 28 కేంద్రాలు, కోదాడలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5 గ ంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. సూర్యాపేటలో 6654, కోదాడలో 10 మంది మొత్తంగా 6664 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు ఆరు రూట్లు ఏర్పాటు చేసినట్లు, అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్, తాగు నీరు, వైద్య సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా ఆయా రూట్లకు బస్సులు నడపాలన్నారు. పరీక్ష నిర్వహణకు 31 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, జిల్లా అధికారులు 123 మంది హాల్ సూపరింటెండెంట్‌లు, 309 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో సమస్యలు ఉత్పన్నం కాకుండా అనుబంధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశం లో అదనపు కలెక్టర్లు ఎ. వెంకట్‌రెడ్డి, సిహెచ్. ప్రియాంక, ఎఎస్పీ నాగేశ్వర రావు, డిఈవో అశోక్, డిఎస్పీ రవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఎస్ఎస్ఆర్ 2023లో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి సంయుక్త ఎన్నికల అధికారులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అధనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం భాగంగా నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 18,19 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ నూతన ఓటర్ నమోదు,ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరిండచంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులతో తరచుగా సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో సవరణలపై ప్రజలను చైతన్యపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాలలో 18,19 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో చేర్చే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, ఆర్డీవోలు రవి,శ్రీరాములు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

